AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 230 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 01-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



ప్రజలను మోసం చేసేందుకే స్థానిక ఎన్నికల షెడ్యూల్



బాలకృష్ణ కామెంట్స్ డైవర్షన్ పాలిటిక్సే



## మాది విశేషమైన బంధం

భారత్ విదేశాంగ విధానాలను గౌరవిస్తాం

అమెరికాతో ఇండియా సంబంధం మాకు ప్రామాణికం కాదు

ఐరాస సభలో రష్యా మంత్రి లావ్‌రోవ్ స్పష్టీకరణ

భారతదేశ ప్రయోజనాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరించే స్వతంత్ర విదేశాంగ విధానాలను తాము సంపూర్తిగా గౌరవిస్తామని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ పేర్కొన్నారు. అమెరికాతో గానీ మరే ఇతర దేశంతోగానీ భారత్ సంబంధాలు, భారత్, రష్యాల మధ్య సంబంధాలకు ప్రామాణికం కావని స్పష్టం చేశారు. భారత్, రష్యాలు విశేషమైన మిగతా 2లో



## కీవ్‌పై రష్యా భీకర దాడి

595 డ్రోన్లు, 48 క్షిపణులతో విధ్వంసం

నలుగురు మృతి, 42 మందికి గాయాలు

ఉక్రెయిన్ రాజధాని కీవ్ లక్ష్యంగా రష్యా మరోసారి పెద్ద సంఖ్యలో క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది.

కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్ లక్ష్యంగా రష్యా మరోసారి పెద్ద సంఖ్యలో క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన దాడుల్లో భారీ నష్టం వాటిల్లింది. కీవ్‌తోపాటు జపొరిఝియా ప్రాంతాల్లో జరిగిన విధ్వంసంతో 12 ఏళ్ల బాలిక సహా నలుగురు మిగతా 2లో

## మత్స్యకారులను బయటి వ్యక్తులు రెచ్చగొడుతున్నారు

**మత్స్యకారులతో రాజకీయాలు చేయొద్దు: హోం మంత్రి అనిత**

నిరసన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులతో మాట్లాడిన మంత్రి అనిత

బల్క్ డ్రగ్ పార్కు పనులు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించిన మంత్రి అనిత

మత్స్యకారులతో రాజకీయం చేయడం సరైంది కాదన్న మంత్రి అనిత



పాయకరావుపేట: అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు చేయబోయే మిగతా 2లో

## ఈఆర్‌సీ నిర్ణయం సర్కారుకు చెంపపెట్టు

**కార్మికుల పని గంటలు పెంచే బిల్లు వ్యతిరేకించాం**

అనుమతించిన ధరకు మించి కొనుగోలు

వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సిన డబ్బులను మీరు ఉదారంగా ఇస్తున్నట్లు ప్రచారమా?

చార్జీలను ఇంకా తగ్గిస్తామని నమ్మబలికి ఏడాదిలోనే రూ.19 వేల కోట్ల బాదుడు



ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్‌సీ) తలంటితే సిగ్గు పడాల్సింది పోయి మిగతా 2లో

## 'ఫ్యూచర్ లేనిది ఫ్యూచర్ సిటీ.. గురు శిష్యులు ఒకే రైలులో వెళ్తారా?



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్ ఆయనకే తెలియదు అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా నడుస్తోందన్నారు.
- ఇదే సమయంలో అమరావతికి రైలులో గురు శిష్యులు ఒకే రైలులో వెళ్తారా? అని ప్రశ్నించారు.
- తెలంగాణలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని కామెంట్స్ చేశారు.

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్ ఆయనకే తెలియదు అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు మిగతా 2లో

ఏపీ

## ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది'

స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. "నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు.. గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది.




స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు."నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు.. గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి మిగతా 2లో

## హైదరాబాద్‌కు చెరువులు, మూసీ గొప్పవరం

మూసీకి అంబర్‌పేట వైపు రిటైనింగ్ వాల్ నిర్మిస్తాం

అంబర్‌పేటలో మినీ సెక్రటేరియట్ కడతాం

మారిన వాతావరణ పరిస్థితుల వల్లే పలు నగరాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయని, హైదరాబాద్‌లోనూ అకస్మాత్తుగా వర్షాలు కురుస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

నగరంలో 2 సెం.మీ వర్షం పడితే అస్తవ్యస్థం అవుతోందన్నారు. వరద నీటిని నియంత్రించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరముందన్నారు.

కబ్జాకు గురైన బతుకమ్మకుంటలో ఆక్రమణలు తొలగించిన హైడ్రా.. రూ.7.15 కోట్ల వ్యయంతో చెరువును పునరుద్ధరించింది.

కనుమరుగైన బతుకమ్మకుంటను పునరుద్ధరించిన హైడ్రాను అభినందించారు."హైడ్రా ఆలోచన చేసినప్పుడు ప్రారంభంలో నన్ను విమర్శించారు. ఒక గొప్ప పనికి శ్రీకారం చుట్టినప్పుడు విమర్శలు సహజం.

**పదేళ్లు సమయం ఇవ్వండి..**

**చెరువుల్ని చెరబడితే తాటతీస్తాం**

**మూసీ నదికి పునరుజ్జీవం కల్పించి తీరుతాం**

**ఒక్క పేద వాడిని కూడా ఇబ్బంది పడనీయం**

హైదరాబాద్: మారిన వాతావరణ పరిస్థితుల వల్లే పలు నగరాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయని, హైదరాబాద్‌లోనూ అకస్మాత్తుగా వర్షాలు కురుస్తున్నాయని



సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.నగరంలో 2 సెం.మీ వర్షం పడితే అస్తవ్యస్థం అవుతోందన్నారు. వరద నీటిని నియంత్రించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాల్సిన అవసరముందన్నారు.

మిగతా 2లో

## 'సమాధానం చెప్పకుండా ప్రభుత్వ పెద్దలు పారిపోయారు'



- అసెంబ్లీ సమావేశాల నుండి ప్రభుత్వం పారిపోయిందని విమర్శించారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్.
- తమ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం పారిపోయిందని ఎద్దేవా చేశారు.

తాడేపల్లి : అసెంబ్లీ సమావేశాల నుండి ప్రభుత్వం పారిపోయిందని విమర్శించారు మిగతా 2లో

## 'ఇది ప్రభుత్వానికి చెంపపెట్టు.. ఏపీ పోలీసుల పనితీరుకు నిదర్శనం'



- సవీంద్ర కేసులో పోలీసుల వ్యవహార శైలిపై సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశించడం గొప్ప విషయమన్నారు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి.
- పోలీసుల వైఖరిపై హైకోర్టు సుమోటోగా స్వీకరించి సీబీఐకి అప్పగించడం అనేది మంచి పరిణామన్నారు.

తాడేపల్లి : సవీంద్ర కేసులో పోలీసుల వ్యవహార శైలిపై సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశించడం గొప్ప మిగతా 2లో

## జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ... వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళదాం

కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ప్రచార ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు, షాపింగ్ ఫెస్టివల్స్

రంగాల వారీగా వినూత్న రీతిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది.

ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు.

ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

**ఇంటింటికీ జీఎస్టీ 2.0 ఫలాలు అందించడమే లక్ష్యం**

**అక్టోబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కార్యక్రమాలతో ప్రచారం**

**ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించింది**

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో మిగతా 2లో

రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.2,745 కోట్లు విడుదల



- రాష్ట్రవ్యాప్తంగా 63.50 లక్షల మందికి అందనున్న లబ్ధి
- కొత్తగా 10,578 స్పౌజ్ పెన్షన్లకు ప్రభుత్వం ఆమోదం
- విజయనగరం జిల్లాలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- స్పౌజ్ పెన్షన్ల కోసం అదనంగా రూ.4.23 కోట్లు కేటాయింపు మిగతా 2లో

# మాది విశేషమైన బంధం

వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆయన ఈ మేరకు విస్పష్టంగా ప్రకటించారు. అమెరికా లేదా మరే ఇతర దేశంతో భారత్ సంబంధాల్లో ఏర్పడే ఉద్రిక్తతల ప్రభావం భారత్‌-రష్యాల మధ్య పడబోదని లావ్‌రోవ్ తెలిపారు. అంతకుముందు, ఆయన మీడియాతో మాట్లాడారు. రష్యా ఆయిల్ కొనరాదంటూ భారత్‌పై అమెరికా చేస్తున్న ఒత్తిడుల నేపథ్యంలో ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు. 'అమెరికాతో సంబంధాలను గురించి భారతీయ మిత్రులను అడగను. ఇలాంటి విషయాలపై స్వయంగా తీసుకోగల సామర్థ్యం వారికి ఉంది'అని ఆయన అన్నారు. 'అమెరికా ఒక వేళ మాకు చమురు విక్రయించాలనుకుంటే ఆ విషయంలో ఆ దేశంతో సంప్రదింపులకు మేం సిద్ధం. అంతేతప్ప, ఇతర దేశాల నుంచి మేం ఏం కొనాలి, రష్యాతో ఏం కొనాలి, ఏం కొనకూడదు అనేవి మా సొంత విషయం. దీనికి భారత్‌-అమెరికా అజెండాతో సంబంధం లేదు'అని అమెరికాకు బదులిచ్చినట్లు జై శంకర్ నాతో అన్నారు. ఆయనది చాలా సరైన సమాధానం, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే అంశం'అని లావ్‌రోవ్ వివరించారు. రెండు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు సాధారణంగానే కొనసాగుతున్నాయన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఇబ్బందీ కలగలేదని తెలిపారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీవో) సమావేశాల సమయంలో తమ అధ్యక్షుడు పుతిన్, ప్రధాని మోదీ సమావేశమైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించే అవకాశాలున్నాయని లావ్‌రోవ్ వెల్లడించారు. వాణిజ్యం, సైనిక, సాంకేతిక సహకారం, ఆర్థిక, మానవీయ అంశాలు, ఆరోగ్యం, హైటెక్, కృత్రిమ మేధ వంటి అంశాల్లో ద్వైపాక్షిక సంబంధాలతోపాటు, ఎస్‌సీవో, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం కొనసాగుతోందన్నారు. ఐరాస సమావేశాలకు హాజరైన భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తోనూ లావ్‌రోవ్ భేటీ అయ్యారు. బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రులతో భేటీ అయ్యారు.

# కీవ్‌పై రష్యా భీకర దాడి

చనిపోగా, 42 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ దాడిని పౌరులపై జరుగుతున్న యుద్ధంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అభివర్ణించారు. రష్యా గత నెలలో కీవ్‌పై చేపట్టిన భారీ దాడిలో కనీసం 21 మంది మృత్యువాత పడ్డారు. ఆ తర్వాత జరిగిన మొదటి భారీ దాడి ఇది. తాజా దాడిలో రష్యా 595 డ్రోన్లు, 48 బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. వీటిలో చాలా వరకు డ్రోన్లను, 43 క్షిపణులను మధ్యలోనే అడ్డుకున్నామంది. రాజధానిలోని సిటీ సెంటర్ సమీపంలో సంభవించిన భారీ పేలుడుతో దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్నంతా కమ్మేశాయి. పలు నివాస భవనాలు, మౌలిక వసతులు, మెడికల్ ఫెసిలిటీ, కిండర్‌గార్టన్ దెబ్బతిన్నాయి. డ్రోన్ల దాడిలో బహుళ అంతస్తుల నివాస భవనం ఒకటి తీవ్రంగా దెబ్బతింది. పై అంతస్తుల్లో మంటలు చెలరేగగా, కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయి. ఎక్కడ చూసినా శిథిలాలే కనిపించాయి. ఫైర్ ఫైటర్లు, అత్యవసర సేవల సిబ్బంది ఎలక్ట్రిక్ రంపాలతో శిథిలాలను తొలగించారు. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకోవడంతో, జనం భయకంపితులయ్యారు. రాజధాని వ్యాప్తంగా 20కుపైగా ప్రాంతాల్లో నష్టం వాటిల్లింది. సైరన్ల మోతలతో జనం కీవ్‌లోని సెంట్రల్ రైల్వే స్టేషన్‌లోకి పరుగున చేరుకున్నారు. హెచ్చరికలు నిలిచాక బయటకు వచ్చారు. ఇలా ఉండగా, ఉక్రెయిన్‌పై రష్యా దాడుల నేపథ్యంలో ఆదివారం వేకువజామున పొరుగునున్న పోలండ్ తన సైన్యాన్ని అప్రమత్తం చేసి, యుద్ధ విమానాలను సరిహద్దుల్లో మోహరించి ఉంచింది. ముందు జాగ్రత్తగా ఈ మేరకు రక్షణ చర్యలు చేపట్టామని పోలండ్ మిలటరీ పేర్కొంది. కీవ్‌పై చేపట్టిన దాడుల గురించి రష్యా రక్షణ శాఖ స్పందించలేదు. కానీ, శనివారం రాత్రి నుంచి ఉక్రెయిన్ ఆర్మీ ప్రయోగించిన 41 డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని రష్యా తెలిపింది. అమెరికాతో భారీ ఆయుధ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శనివారం ప్రకటించిన నేపథ్యంలో ఈ దాడులు జరపడం గమనార్హం.

## 'ఫ్యూచర్ లేనిది ఫ్యూచర్ సిటీ.. గురు శిష్యులు ఒకే రైలులో వెళ్తారా?

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా నడుస్తోందన్నారు. ఇదే సమయంలో అమరావతికి రైలులో గురు శిష్యులు ఒకే రైలులో వెళ్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని కామెంట్స్ చేశారు.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ. హైదరాబాద్ మెట్రో వెనుక మతలబు ఉంది. వేయి కోట్ల రూపాయలు చేతులు మారాయి. 15వేల కోట్ల భారం తెలంగాణ ప్రజలపై మోపారు. ఉన్న ఆర్టీసీనే నడపలేక పోతున్నారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీపై ముఖ్యమంత్రి ఒత్తిడి తెచ్చారు. వేయి కోట్ల లాభం ముఖ్యమంత్రి పొందారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు. 35వేల కోట్ల రూపాయల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారు.మరో వేయి కోట్ల కోసం ప్రణాళిక రచిస్తున్నారు. రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ ఆయనకే తెలియదు. అమరావతికి రైలులో గురు శిష్యులు ఒకే రైలులో వెళ్తారా?. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది.

## 'సమాధానం చెప్పకుండా ప్రభుత్వ పెద్దలు పారిపోయారు'

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం పారిపోయిందని ఎద్దేవా చేశారు. రైతులు గిట్టుబాటు ధరలు, మెడికల్ కాలేజీల గురించి అడిగితే అసలు ఆ సమస్యలే లేవని వ్యాఖ్యానించారని స్పష్టం చేశారు. ఈ రోజు(ఆదివారం, సెప్టెంబర్ 28వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. రైతులు యూరియా కోసం క్యూ కడుతున్న దృశ్యాలు ప్రభుత్వానికి కనపడలేదని విమర్శించారు. ' యూరియా వాడితే క్యాన్సర్ వస్తుందని చంద్రబాబు, అచ్చెనాయుడు అంటున్నారు. యూరియా అందించలేక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు. జగన్ హయాంలో వ్యవసాయం పండుగైతే చంద్రబాబు హయాంలో దండగగా మారిపోయింది. రైతుల బాధలను కూడా అవహేళన చేస్తున్నారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేసి పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు. ఆరువేల కోట్లు కూడా ఖర్చు చేయలేక ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెడతారా?, నిధుల్లేకపోతే విడతల వారీగా నిర్మాణాలు పూర్తి చేయొచ్చుకదా?, అదేమీ లేకుండా తమ వారికి దోచి పెట్టటమే పనిగా పెట్టుకుంటారా?, చంద్రబాబు పాలన అంతా ప్రయివేటీకరణ కోసమే.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.2,745 కోట్లు విడుదల

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధమైంది. అక్టోబరు 1న అందించే పింఛన్ల కోసం రూ.2,745.05 కోట్లను గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసినట్లు సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ నిధులతో రాష్ట్రంలోని 63,50,765 మందికి పింఛన్లు అందనున్నాయని మంత్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి అదనంగా, కొత్తగా మంజూరు చేసిన 10,578 స్పౌజ్ పెన్షన్ల (భార్య లేదా భర్త మరణిస్తే జీవించి ఉన్న వారికి ఇచ్చే పింఛను) కోసం ప్రభుత్వం మరో రూ.4.23 కోట్లను విడుదల చేసిందని ఆయన వివరించారు.

## 'ఇది ప్రభుత్వానికి చెంపపెట్టు.. ఏపీ పోలీసుల పనితీరుకు నిదర్శనం'

విషయమన్నారు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి. పోలీసుల వైఖరిపై హైకోర్టు సుమోటోగా స్వీకరించి సీబీఐకి అప్పగించడం అనేది మంచి పరిణామన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అయితే, పోలీసుల పని తీరుకు నిదర్శనమన్నారు. ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 28వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. వెంటనే హోంమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వం పౌరుల హక్కులను కాలరాస్తోంది. హైకోర్టు ఎన్నిసార్లు హెచ్చరించినా పోలీసుల్లో మార్పు రాలేదు. బాలకృష్ణకు మెంటల్ సర్టిఫికెట్ ఇచ్చామని డాక్టర్ కాకర్ల సుబ్బారావే స్వయంగా చెప్పారు.

# ప్రజలను మోసం చేసేందుకే స్థానిక ఎన్నికల షెడ్యూల్

ఎవరిని మోసం చేద్దామని ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు.కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించిన ప్రకటనపై బిజెపి పార్టీ సంపూర్ణంగా మద్దతి ఇవ్వడమే కాకుండా హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తున్నామన్నారు.స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ తప్పులు తడకగా ఉందని మండిపడ్డారు. కోర్టు డిక్లరేషన్ వచ్చిన తర్వాతనే ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎన్నికలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని సూచించారు. రెండు సంవత్సరాలుగా స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలు వల్లకాడుగా మారాయని పేర్కొన్నారు. తక్షణం ఎన్నికలు జరిపించి గ్రామాల్లో ప్రజల సౌకర్యాలు కల్పించాలని చెప్పామన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆశావాహులు ఖర్చులు చేసి ఇబ్బందులు పడకూడదని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రెస్ మీట్ పెట్టి కోర్టు డిక్లరేషన్ వచ్చిన తర్వాతనే ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించాలంటూ ప్రభుత్వాన్ని కోరారు.

# బాలకృష్ణ కామెంట్స్ డైవర్షన్ పాలిటిక్సే

రాష్ట్రంలో ముఖ్యమైన యూరియా సమస్యను పక్కదోవ పట్టించడానికి చేసిన డైవర్షన్ పాలిటిక్సే అసెంబ్లీ లో కామినేని, బాలకృష్ణ కామెంట్స్ చేశారని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు ఆరోపించారు.దీనిపై చిరంజీవి రియాక్షన్, నాగబాబు, పవన్ కల్యాణ్ రియాక్ట్ కాకపోవడం కావాలని చేసిన కుట్రగానే భావిస్తున్నామని తెలిపారు. . 16 సంవత్సరాలు సీఎంగా పని చేసిన చంద్రబాబు ఇప్పటికీ పీ4 అంటున్నాడంటే, అతను పాలకుడిగా ఘోరంగా విఫలమయ్యానని ఒప్పుకున్నట్టేనని విమర్శించారు. చెత్త ఆలోచనలు అన్నీ చంద్రబాబుకే వస్తాయని ఎద్దేవా చేశారు.హైదరాబాద్‌ని తానే నిర్మించానని డబ్బా కొట్టుకొనే చంద్రబాబుకు ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఒక మెడికల్ కాలేజీ పెట్టాలనే ఆలోచన ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. ఉద్దానం బాధితులపై ప్రపంచం మొత్తం తెలిసినా ఒక శాశ్వత పరిష్కారం చేయాలని ఎందుకు అనుకోలేదన్నారు. కేవలం యూరియా సమస్య, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వస్తున్న వ్యతిరేకతను తప్పుదోవ పట్టించడానికి అసెంబ్లీలో కొత్త నాటకానికి తెరలేపారని సుధాకర్ బాబు వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌కు చెరువులు, మూసీ గొప్పవరం

అంబర్‌పేటలో 14.16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బతుకమ్మకుంటను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కుంట వద్దకు చేరుకున్న సీఎంకు మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. కబ్జాకు గురైన బతుకమ్మకుంటలో ఆక్రమణలు తొలగించిన హైడ్రా.. రూ.7.15 కోట్ల వ్యయంతో చెరువును పునరుద్ధరించింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైడ్రాపై రూపొందించిన పాటను సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కనుమరుగైన బతుకమ్మకుంటను పునరుద్ధరించిన హైడ్రాను అభినందించారు."హైడ్రా ఆలోచన చేసినప్పుడు ప్రారంభంలో నన్ను విమర్శించారు. ఒక గొప్ప పనికి శ్రీకారం చుట్టినప్పుడు విమర్శలు సహజం. హైదరాబాద్‌కు చెరువులు, మూసీ నది గొప్పవరం. కానీ, చెరువులు, మూసీ నది కబ్జాకు గురై వరద సమస్య పెరిగింది. మూసీ అంటే.. మురికికూపం అన్నట్లుగా తయారైంది. మూసీ పరివాహకంలోని పేదల పట్ల నాకు అవగాహన, సానుభూతి ఉంది. పేదలకు మేలు చేయాలనే భావిస్తాను కానీ, నష్టం చేసే వ్యక్తిని కాదు. పేదల జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తున్నాం. మీరంతా సహకరిస్తేనే.. మీరు, మేము కోరుకున్నది సాధ్యం అవుతుంది. హైటెక్ సిటీ ప్రాంతంలో తుమ్మిడికుంట కూడా ఆక్రమణకు గురైంది. తెలిసో ..తెలియకో.. హీరో నాగార్జున చెరువున్న భూమిలో కన్వెన్షన్ హాల్ కట్టారు. హైడ్రా కూల్చిన తర్వాత, వివరాలు చెప్పిన తర్వాత నాగార్జున వాస్తవం గ్రహించారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తనకు ఇక్కడ భూములున్నందు వల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నారని అంటున్నారని పేర్కొన్నారు.తన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసమే ఫ్యూచర్ సిటీ అని వివరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. "చంద్రబాబు, వైఎస్ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయి. గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలి. చాలా మంది విదేశాలకు వెళ్లి వచ్చి అద్భుతంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నాళ్లు న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ గురించి చెప్పుకొంటాం.. మనం కూడా అలా తయారు కావాలి కదా. నాకు పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా""70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా? భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ? అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్(వయా అమరావతి)కి కేంద్రం ఒప్పుకొంది. ఇక్కడ 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయి. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటాం. ఈ విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడవద్దు. అభివృద్ధి పనుల వల్ల నష్టపోయేవారిని అన్నివిధాలా ఆదుకుంటాం. దక్షిణ భారతంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ, స్కిల్ వర్సిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. డిసెంబర్ నుంచి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్‌సీడీఏ నుంచే చేపడతాం. సింగరేణికి పదెకరాల భూమి ఫ్యూచర్ సిటీలో కేటాయిస్తాం. ఏడాది తిరిగే లోగా సింగరేణి కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలి" అని రేవంత్‌రెడ్డి తెలిపారుహైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, నాలాలను రక్షించడంతోపాటు మూసీకి పునరుజ్జీవం కల్పించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చెరువుల్ని చెరబడితే తాట తీస్తామని హెచ్చరించారు. హైడ్రా పునరుజ్జీవం కల్పించిన అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను ఆదివారం సీఎం ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రతిపాదన మేరకు ఈ చెరువుకు కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు పేరు పెట్టనున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

విశ్వేశ్వరయ్య ఆలోచనలతో మూసీ ప్రక్షాళన..

కోవిడ్ తర్వాత పర్యావరణ మార్పులతో దేశవ్యాప్తంగా కుంభవృష్టి కురుస్తోందని, ఒకటి రెండు గంటల్లోనే 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతోందని సీఎం తెలిపారు. దీన్ని ముందే ఊహించి చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ ప్రారంభించినట్లు వెల్లడించారు. 'నిజాం హయాంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇచ్చిన ప్రణాళిక ఆధారంగానే ఇప్పు డు మూసీని అభివృద్ధి చేయనున్నాం. నగరంలోని ఎమ్మెల్యేలు వారివారి పరిధిలో మూసీతోపాటు బఫర్‌జోన్‌లో నివసిస్తున్న పేదల వివరాలు సేకరించండి. వారందరికీ ప్రభు త్వం న్యాయం చేస్తుంది.హైడ్రా పెట్టినప్పుడు కొందరికి అర్థం కాలేదు. అర్థమైన కబ్జాకోరులు బురద చల్లాలని చూశారు.

# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ... వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళదాం

ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.

థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట కార్యక్రమాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు

జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు.

# మత్స్యకారులను బయటి వ్యక్తులు రెచ్చగొడుతున్నారు

బల్క్ డ్రగ్ పార్కు అంశంపై నిరసనకారులతో చర్చించినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. వారిని బయట వ్యక్తులు కూడా రెచ్చగొడుతున్నారని ఆక్షేపించారు.రాజయ్యపేట వాసులు, అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష కమిటీ వేస్తామని, అఖిలపక్షాన్ని డిప్యూటీ సీఎం వద్దకు తీసుకెళ్తానని చెప్పారు. "స్థానికుల వినతితో బల్క్ డ్రగ్ పార్క్ పనులు ఆపాలని ఆదేశించా. మత్స్యకారులతో రాజకీయాలు చేయవద్దు. పాయకరావుపేట పరిధిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటును అందరూ స్వాగతించారు. రాజయ్యపేట ప్రజల సమస్యకు పరిష్కారం దిశగా ముందుకెళ్తా" అని అనిత తెలిపారు.నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు అంశంలో మత్స్యకారులను బయటి వ్యక్తులు రెచ్చగొడుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. ఈ విషయంలో మంత్రి అనిత కీలక ప్రకటన చేశారు.నక్కపల్లి మండలంలోని రాజయ్యపేట వద్ద ఏర్పాటు చేయబోయే బల్క్ డ్రగ్ పార్కుపై జరుగుతున్న ప్రజా వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని, పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించినట్లు మంత్రి అనిత వెల్లడించారు. ఈ అంశంపై స్థానిక నిరసనకారులతో ఆమె సమావేశమయ్యారు.హోంమంత్రి అనిత మాట్లాడుతూ రాజయ్యపేట వాసులు, అన్ని రాజకీయ పార్టీల నేతలతో అఖిలపక్ష కమిటీని ఏర్పాటుచేస్తామని తెలిపారు. వారి సమస్యలను డిప్యూటీ ముఖ్యమంత్రికి వివరించేందుకు తీసుకెళ్తానని చెప్పారు. ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తామని, ఎవరిపైనా బలవంతం చేయబోమని మంత్రి హామీ ఇచ్చారు.అయితే ఈ ఉద్యమాన్ని కొంత మంది బయటి వ్యక్తులు రెచ్చగొడుతున్నారని ఆమె ఆరోపించారు. మత్స్యకారులతో రాజకీయాలు చేయడం సరైంది కాదని హితవు పలికారు. ప్రజల సమస్యలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటునకు ప్రజలు అందరూ స్వాగతిస్తున్నారని మంత్రి తెలిపారు. రాజయ్యపేట ప్రజల సమస్యకు పరిష్కారం దిశగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొండపాక మండలం మర్పడ్గ గ్రామంలో వెలసియున్న శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లికార్జున దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉంది అని తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో, తెలంగాణ రాష్ట్ర సాధనతో తెలంగాణ పండుగలు విశ్వవిఖ్యాతమయ్యాయి అని ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉంది.కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయి. వాటిని శుభ్రం చేయడానికి మనం తంగేడు పువ్వు, గునుగు పువ్వులను నీటిలో వేయడం వల్ల నీళ్ళు పరిశుభ్రమవుతాయి అని పూర్వం మన పెద్దలు ఎంత గొప్పగా ఆలోచించారో ఈ పండుగ చూస్తే అర్థమవుతుంది అని. మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం ఎంతో ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగును ప్రసాదించాలని, అందరికి సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలిగించాలని భగవంతుడిని కోరుతున్నాను అని తెలిపారు.

# ఈఆర్‌సీ నిర్ణయం సర్కారుకు చెంపపెట్టు

ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ చార్జీలను తగ్గిస్తున్నట్లు ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేసుకోవడం చంద్రబాబు సర్కారు దివాళాకోరుతనానికి నిదర్శనమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. ఈఆర్‌సీ ఆదేశాలతో వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సిన రూ.923.55 కోట్లను తాను ఎంతో ఉదారంగా ఇస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుగా లేదా? అని ప్రశ్నించారు.అనుమతి లేకుండా విద్యుత్ చార్జీల భారం మోపిన చంద్రబాబు ప్రభుత్వానికి ఈఆర్‌సీ నిర్ణయం చెంప పెట్టు లాంటిదన్నారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కాకాణి మీడియాతో మాట్లాడారు. విద్యుత్ చార్జీలు ఇంకా తగ్గిస్తానని నమ్మబలికిన చంద్రబాబు ఏడాదిలోనే ప్రజలపై రూ.19 వేల కోట్ల భారాన్ని మోపారని ధ్వజమెత్తారు. ట్రూ డౌన్ చంద్రబాబు ఘనతగా ఎల్లో మీడియా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. 2024-%25 సంవత్సరానికి రూ.2,758.76 కోట్లు ట్రూ అప్ చార్జీలకు డిస్కంలు ఈ ఏడాది జూలైలో అనుమతి కోరగా ఏపీఈఆర్‌సీ రూ.1,863.64 కోట్లకు మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. కూటమి సర్కారు ఏపీఈఆర్‌సీ అనుమతించిన ధరకు మించి విద్యుత్ కొందన్నారు. ఏపీఈఆర్‌సీ యూనిట్ రూ.5.27కు కొనమని చెబితే.. ఈపీడీసీఎల్ రూ.5.84 చొప్పున, సీపీడీసీఎల్ రూ.5.86 చొప్పున, ఎస్పీడీసీఎల్ యూనిట్ రూ.5.89 చొప్పున వెచ్చించి విద్యుత్ కొన్నట్లు వెల్లడించాయన్నారు. విద్యుత్ కొనుగోలు ఖర్చు రూ.34,517 కోట్లకు అనుమతి ఉంటే రూ.45,476 కోట్లు వెచ్చించామని డిస్కంలు చెప్పాయన్నారు. ప్రసార, పంపిణీ నష్టాలు 10.17 శాతమని డిస్కంలు ప్రతిపాదిస్తే ఈఆర్‌సీ మాత్రం 9.87 శాతానికే అంగీకరించిందన్నారు. 2024%-%25కి సంబంధించి ప్రతి నెలా యూనిట్‌కు 0.40 పైసలు చొప్పున డిస్కమ్‌లు ఇప్పటికే రూ.2,787.18 కోట్లు వసూలు చేశాయన్నారు. అనుమతించిన మొత్తం పోనూ మిగిలిన రూ.923.55 కోట్లను ఈ ఏడాది నవంబర్ నుంచి ట్రూ డౌన్ చేయాలని ఈఆర్‌సీ ఆదేశించిందన్నారు. కూటమి సర్కారు 2024 నవంబర్ బిల్లు నుంచే రూ.6,072.86 కోట్ల భారాన్ని ప్రజలపై మోపి వసూలు చేస్తుండగా ఈ ఏడాది జనవరి బిల్లు నుంచి మరో రూ.9,412.50 కోట్ల అదనపు భారం మోపిందన్నారు. ప్రభుత్వం నుంచి బాధ్యతాయుతమైన సమాధానం రాలేదని విపక్ష నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. శాసనమండలి సమావేశాల అనంతరం బొత్స మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ' రైతులు ఇబ్బందులు పడుతున్నా యూరియా పై చర్చించడానికి ఒప్పుకోలేదు. మేము ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉన్నాం.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అన్నారు. 10 చెప్పి 3 అమలు చేస్తే సూపర్ హిట్ అవుతుందా?, కార్మికుల పని గంటలు పెంచే బిల్లు వ్యతిరేకించాం.. ఆ బిల్లులో భాగస్వామ్యం కామని చెప్పాం. క్రిడాల్లో దేశానికి, రాష్టానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన వ్యక్తికి జాబ్ ఇవ్వడానికి బిల్లు పెడితే మేము సమర్ధించాం. కానీ రాజకీయ గొడవలతో చనిపోయిన కుటుంబంలో వ్యక్తికి జాబ్ ఇస్తామని బిల్లు పెడితే వ్యతిరేకించాం. ఈ బిల్లు పాస్ అయితే రాష్ట్రంలో కక్షలు-కార్పణ్యాలు పెరిగిపోతాయి. ప్రభుత్వానికి రాజకీయ ఆలోచన తప్ప ప్రజలు వారి అవసరాలు, రాష్ట్ర అభివృద్ధి లేదు. ఒంటెద్దు పోకడలతో ప్రభుత్వం పోతుంది.

# ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది'

బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు. ఈరోజు స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాం. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకపోవడమే కాక అభివృద్ధి పేరుతో నాటి సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులివ్వకుండా వేధించింది. కేంద్రం నుండి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించింది. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవంటూ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ఈ పార్టీ చేతులెత్తేసింది. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచాయతీలకు నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ మాత్రమే. పంచాయతీ సిబ్బంది జీతాలివ్వడం లేదు. ట్రాక్టర్లకు డీజిల్ పైసలు కూడా ఇయ్యడం లేదు. పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి చెందుతోందంటే ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే కారణం. ఏటా క్రమం తప్పకుండా పంచాయతీలకు ఠంచన్‌గా నిధులను ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ ఉపాధి హామీ పథకం మొదలు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్(సీఆర్ఐఎఫ్), ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన దాకా ఈరోజు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేస్తున్నవే. స్థానిక సంస్థల పాలక మండళ్ల గడువు ముగిసి రెండేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ పాలకులు ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా ఆగిపోయాయి. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే కారణం. కేంద్రం నుండి నిధులు ఆగిపోవడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఆ నిధులు తెచ్చుకోవాలనుకుంటున్నారే తప్ప స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామనే ఆసక్తి కాంగ్రెస్ పాలకులకు లేనే లేదు.ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఎండగడతాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పల్లెపల్లెకూ వివరిస్తాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన పాపాలను సైతం వివరించి ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి గెలిపిస్తే ఈసారి ఊరు వల్లకాడు అవుతుందనే వాస్తవాన్ని ప్రజల ముందుంచుతాం. అదే సమయంలో గ్రామ పంచాయతీలకు మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు ఆ నిధులవల్ల జరిగిన అభివృద్ధిని సైతం ఇంటింటికీ వివరిస్తాం. ఢిల్లీలోనే కాదు.. ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం. అత్యధిక మండల పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నాం. బీజేపీ పక్షాన నిలబడే అభ్యర్థులను ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు విజప్తి చేస్తున్నా..ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు నేను చెప్పేదొక్కటే. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తాం.

# సీతపల్లి గ్రామంలో వైభవంగా దసరా పండుగ
# సంప్రదాయ సోయగాలతో గ్రామస్తుల ఆనందోత్సాహం






**రంపచోడవరం, సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఐ. పోలవరం పంచాయతీ సీతపల్లి గ్రామంలో దసరా మహోత్సవం ఘనంగా, వైభవంగా జరిగింది. ఈ పవిత్ర పండుగ సందర్భంలో గ్రామంలోని పెద్దలు, యువతలు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పాల్గొని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పంచాయతీ సర్పంచ్ స్వయంగా పండుగలో పాల్గొని, గ్రామ ప్రజలతో కలసి సంప్రదాయ పద్ధతిలో పండుగను నిర్వహించడం విశేషం. చెట్టు నీడలో తాటాకు రేఖలపై కూర్చుని, పెద్దలు అమలు చేసిన పూర్వపు ఆచారాలను పాటిస్తూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విశిష్ట అతిథులుగా కలుంగంగన్నదొర, కలుం వీర్రా రాజు దొర (టీచర్), కొమరం గంగరాజు దొర, కొమరం సూరన్న దొర, పండా సత్తిబాబు దొర, కొట్టు వాసు (రియల్ ఎస్టేట్) తదితర పెద్దలు పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు కొమరం భీమన్న దొర, కొమరం రామన్న దొర, కొమరం దొరబాబు, పండా అబ్బాయి దొర, పండా రామదుర్గ, పండ చిన్నాల దొర, మడకం కుమారస్వామి దొర, బొరగ శివశంకర వరప్రసాద్, పండా చెల్లన్న దొర, మడకం రామన్న దొర, కలుం వీర వెంకట ప్రసాద్ దొర, కలుం మనోజ్ దొర, కారం కిరణ్, పూణెం రామన్న దొర తదితరులు పాల్గొని ఈ పండుగను మరింత విశేషంగా మార్చారు. సీతపల్లి యువత కూడా ఉత్సాహంగా పాలుపంచుకోవడంతో గ్రామం అంతా పండుగ మూడ్‌లో నిండిపోయింది. "పెద్దలు చెప్పిన సంప్రదాయాన్ని ఉల్లంఘించకుండా, వారసత్వంగా అందించిన ఆచారాలను కొనసాగించాం" అని గ్రామస్తులు గర్వంగా తెలిపారు. సాంప్రదాయ సోయగాలు, ఐక్యత, ఆనందం నిండిన ఈ దసరా పండుగను గ్రామ ప్రజలు విజయవంతంగా జరుపుకుని, పరస్పర ఐకమత్యం మరింత బలపరిచారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులలో 9 వ రోజు దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.



**కాకినాడ సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ మహాలక్ష్మి నగర్ లో వేంచేసిన శ్రీకనకదుర్గ అమ్మవారి నవరాత్రుల్లో 9వ రోజు దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు సునీల్ శర్మ .. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ బ్రహ్మ- విష్ణు-శివ త్రిమూర్తులు కలిసి పదిచేతులతో శక్తివంతమైన స్త్రీ రూపాన్ని సృష్టించారని, శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులలో భక్తులు దుర్గాదేవిని శక్తి దేవతగా తొమ్మిది అవతారాలను పూజిస్తారని,దుర్గాదేవి నవరత్నమణి దీపకాంతులతో ప్రకాశించే దేవతయని, సింహవాహనారూఢ దుర్గాదేవిగా ప్రకాశిస్తుందని, దుర్గాదేవిని శివునిలో సగం ఆకారంగా భావిస్తారని,సింహం స్వారీ చేయడం కనిపిస్తుందని,సింహం శక్తిని సూచిస్తుండగా దుర్గాదేవిని త్రియాంబకే అని పిలుస్తారని, అనగా అగ్ని సూర్యుడు-చంద్రుడు ఆమె కళ్లలో ప్రకాశిస్తుంటారని,దుర్గా అనే పదం కష్టములనుంచి ప్రజలను రక్షించేదని, ప్రపంచములో సర్వోనుత్తమైన శక్తి దుర్గాదేవియని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా భక్తులను అమ్మవారు అనుగ్రహిస్తారని ఈ అవతారంలో దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని, పంచప్రకృతి మహాస్వరూపాల్లో మొదటిది దుర్గారూపం భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే మాత,కోటి సూర్యప్రభలతో పూజిస్తే కనదుర్గ అమ్మవారి కరుణిస్తారని కనకదుర్గా అమ్మను అర్చిస్తే శత్రుపీడనం తొలగిపోతుందని సర్వత్రా విజయం ప్రాప్తిస్తుందని కనకదుర్గ అమ్మవారికి ఎర్రని వస్త్రం సమర్పించి ఎర్రటి అక్షతలు,ఎర్రటి పుష్పాలతో అమ్మను పూజిస్తే కనకదుర్గ అమ్మవారు కరుణిస్తారని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సునీల్ శర్మ తెలిపారు.

## స్థానిక సంస్థల ఆశావాహులు తొందరపడి ఖర్చు చేయొద్దు...

ఎన్నికలు ఇప్పుడే జరగకపోవచ్చు....

ఎంపీ ఈటెల సూచన...



**ఆలేరు సెప్టెంబర్ 30 (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్న ఆశావాహులు తొందరపడి డబ్బులు ఖర్చు చేయొద్దని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం నాడు ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా ఆశావాహులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలు ఇప్పుడే ఉండకపోవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. తొందరపడి దసరాకు దావతులు ఇవ్వొద్దని సూచించారు. న్యాయబద్ధంగా చెల్లుబాటు కానీ ఎన్నికలతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇది రాజ్యాంగబద్ధంగా లేదని కోర్టు కొట్టేస్తే, ఖర్చుపెట్టిన వారి పరిస్థితి ఏమిటి అని అన్నారు. మహారాష్ట్ర సలహాలు ఎన్నికలు చెల్లుబాటు కాకపోతే ఆశావాహుల పరిస్థితి ఏమిటో ఊహించాలని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలు జరిగిన అనంతరం హైకోర్టు ఎన్నికలు రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఖర్చుపెట్టిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు....

## కుల నిర్మూలన పై అవగాహన, ఆచరణాత్మక కార్యక్రమం నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**ఆలేరు సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** సమస్త సంపదలకు సృష్టికర్తలైన శ్రామిక ప్రజలను కులాల వారీగా విభజించి, కుల వ్యవస్థను బలోపేతం చేస్తూ, వారిపై ఆధిపత్యం చెలాయిస్తూ, దోపిడీ, పీడనలకు గురిచేస్తూ, కులం పేరుతో వివక్షత, అంటరానితనంతో అవమాన పరుస్తున్న మనువాద, బ్రాహ్మణీయ మతతత్వ ఆధిపత్యాన్ని తుత్తునియలు చేయడానికి మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావం ద్వారా కృషి చేశారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ ఆవిర్భావ వార్షికోత్సవ సందర్భంగా కుల నిర్మూలనపై అవగాహన, ఆచరణాత్మక కార్యక్రమం (సదస్సు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అధ్యక్షత వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దళితులు, బలహీన వర్గాలను ఐక్యం చేస్తూ, తన జీవిత సహచరి సావిత్రిబాయికి చదువు నేర్పించి, సమాజానికి, శ్రామిక మహిళలకు



చదువును, సంస్కారాన్ని నేర్పిన జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేల జీవితం, వారు నడిపిన ఉద్యమం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. వారి పోరాటాలను ప్రగతిశీల, సామాజిక ఉద్యమకారులు, ప్రజాతంత్ర వాదులకు ఆదర్శప్రాయమని చెప్పారు. దేశంలో కొనసాగుతున్న మెజార్టీ మతాన్ని అడ్డుపెట్టుకొని, ఆర్ఎస్ఎస్, బిజెపిల సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షా లో దేశంలో ఉన్న ప్రజలను వివిధ రకాలుగా విభజించి, పాలించే విధానాన్ని అనుసరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల మధ్య విచ్ఛిన్నతకు, ఐక్యతను భగ్నం చేస్తూ, అనేక కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో అనేక ప్రాంతాలలో మత అలజడులు జరగడానికి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్వేష రాజకీయాలే ప్రధాన కారణమని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మతోన్మాదుల కుట్రలను తిప్పికొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతమై, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చీరబోయిన రాజయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్, తమ్మడి అంజయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, పంజాల మురళి, ఊరడి రామచంద్రు, చింతకింది సత్యనారాయణ, ఓరుగంటి మైసయ్య, తదితరులు పాల్గొన్నారు....

## నేటి యువత టీచర్ రాంబాబును ఆదర్శంగా తీసుకోవాలి,పిపిసునీల్




**ఆలమూరు, సెప్టెంబర్ 30( అఖండ భూమి న్యూస్):** బియ్యం షాపులో పని చేస్తూ కష్టపడి,పేదరికంతో పోరాడి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువును సాధించిన మండపేట మండలం ఏడిదకు చెందిన బొమ్మాళి రాంబాబును ఆదర్శంగా తీసుకోవాలని రామచంద్రపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ సూచించారు.ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ కటిక దారిద్ర్యాన్ని తట్టుకుని ఉపాధ్యాయ పోస్టును సాధించిన రాంబాబు కథనం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. ఆ రాంబాబును అభినందించడానికి మంగళవారం ఏడిద వాళ్ళ ఇంటికి వెళ్లిన సునీల్ కుమార్ శాలువాతో సత్కరించి, కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి వారి జీవితాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు ఇవ్వడంతో ఇటువంటి అభాగ్యుల జీవితాలు వెలుగు చూసాయన్నారు. నిరుత్సాహనికి గురికాకుండా అనుకున్న లక్ష్యం చేరుకోవడం ఎలాగనేది రాంబాబును చూసి ప్రతి ఒక్కరు స్ఫూర్తి పొందాలని సునీల్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిద ఎంపీటీసీ పట్నాల నాగబాబు,ఆ గ్రామానికి చెందిన తాతపూడి రాజు,శేషు,కూర్మన శ్యామ్,చంద్రమల్ల బులివీరయ్య,అందుకూరి రవి,మందపల్లి రవీంద్ర,చల్లా వంశీ,పెదిరెడ్డి వినోద్ కొమ్ము రమణ, పైడిమల్ల చిన్న,పల్లేటి నాగేశ్వరావు, దుళ్ళ రాజు తదితరులు పాల్గొన్నరు.

## విద్యాదాత ఆశయాలకు తూట్లు,వారసుల ఆవేదన.



**ఆలమూరు,సెప్టెంబరు 30(అఖండ భూమి న్యూస్):** విద్యాదానం చేయాలన్న లక్ష్యంతో ఆలమూరు మండలం పెదపళ్లకు చెందిన పతేలిఖానా వెంకటసుబ్బారావు 12 ఎకరాల భూమిని దానంగా ఇస్తే దాన్ని అన్యా క్రాంతం చేసి దాత ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఆయన వారసులు ఆవేదన వ్యక్తం చేశారు. దాత వెంకట సుబ్బారావు 1915లో కొత్తూరు సెంటర్ మెయిన్ రోడ్డులో ఈ భూమిని విద్యాభివృద్ధికి దానం చేశారని వారు తెలిపారు. అయితే దాత ఆశయాలను పక్కన పెట్టి భూమిని అన్యాక్రాంతం చేయడంతోపాటు వచ్చే ఆదాయం అనధికార కమిటీ ద్వారా ఇష్టానుసారం ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. తన తాత అందించిన భూమి వివరాలు, వాటిపై వచ్చే ఆదాయం, ఖర్చుల వివరాలు తమకు తెలియజేయాలని దాత మనవుడు పీవీ సుబ్బారావు సమాచార హక్కు చట్టం ద్వారా ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ను కోరారు. భూమి అన్యాక్రాంతం అయినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ కు పిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.

## గెడ్డం వారి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, సెప్టెంబర్ 30( అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు ఎర్ర కాలనీ లో గెడ్డం ప్రసాదు, బుజ్జి దంపతుల గృహప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు సోమవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు గెడ్డం ప్రసాదు, బుజ్జి దంపతులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను అందజేసి,రూ. 10వేలు కానుకగా ఇచ్చిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవానిసాయిబాబు,ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం,చల్లా సుధీర్ కుమార్,ఎలుగుబంటి బూరయ్య,గొర్రిపూడి పెదకాపు,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత మండల అధ్యక్షులుగా నియామకం పోలుపర్తి సాయి




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ మండల కమిటీ లో భాగంగా నాతవరం మండలం గునుపూడి గ్రామానికి చెందిన పోలుపర్తి సాయిని తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం యువజన విభాగం మండల అధ్యక్షులుగా నియామకం అయినట్లు మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తెలిపారు ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో నాకు ఈ బాధ్యతను ఇచ్చినటువంటి రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నాతవరం మండలం తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కు నేను రుణపడి ఉంటాను అని పార్టీ బలోపేతానికి అందరు సహకారంతో పని చేస్తానని నాతవరం మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వివిధ పార్టీ అనుబంధ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు






## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల దంపతులు



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా సోమవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలో, యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరాంనగర్, న్యూ గుండ్లపల్లిలో వేరువేరుగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతను తెలియజేస్తూ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామపుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం రాజేంద్రశుక్లాను కలిసిన బాపట్ల నాయకులు

కృష్ణచైతన్యజి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మధ్యప్ర దేశ్ డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్లా తిరుమల విచ్చేసిన సందర్భంగా ఆయనను రాష్ట్ర బీజేపీ యువమోర్చా కోశాధికారి బొడ్డు కృష్ణచైతన్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చలు అందజేశారు యువమోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మిట్టు వంశీకృష్ణ ఇతర నాయకులతో వెళ్ళి కలిశారు. కార్యక్రమంలో పార్టీశ్రే ణులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అమ్మవారిని దర్శించిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, చౌత్రాసెంటర్ లోని ధర్మసంఘం శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం, శ్రీ గంగా పార్వతి సమేత ఉమామహేశ్వర స్వామి దేవస్థానం, గీతా మందిరం, షరఫ్ బజార్ లోని రామాలయం దేవస్థానాలలో శరన్నవరాత్రుల సందర్భంగా కమిటీ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలలో పాల్గొని, మూలానక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించారు, అనంతరం కమిటీ సభ్యులు ప్రత్తిపాటి వెంకట కుమారి ని సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మూల నక్షత్రం సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట కుమారి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అందరికీ అమ్మవారి ఆశీస్సులు అందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్యవైశ్య ప్రముఖులు, దేవస్థానం కమిటీ వారు పాల్గొన్నారు.

## జి సి ఐ వైజాగ్ వారియర్స్ " లైబ్రరీ ప్రారంభం "

- నర్సీపట్నం రూరల్ లో ఏర్పాటుచేసిన వైజాగ్ వారియర్స్ జెసిఐ క్లబ్
- ఓ ఎల్ ఓ ఎస్ పి ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు
- 350 పుస్తకాల తో ప్రారంభం
- 2,500 పుస్తకాల ఏర్పాటు లక్ష్యం - జోన్ ఆఫీసర్ ట్రైనింగ్స్ డాక్టర్ ఆర్వీఆర్






**విశాఖపట్నం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నగరానికి చెందిన వైజాగ్ వారియర్స్ జెసిఐ క్లబ్ నర్సీపట్నం లో 350 పుస్తకాలతో ఈరోజు గ్రంథాలయాన్ని ప్రారంభించింది. వన్ లోకల్ ఆర్గనైజేషన్ వన్ సబ్ స్టాన్షియల్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. జే సి ఐ జోన్ ఆఫీసర్ ట్రైనింగ్స్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ యువతతో గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయంలో ఎక్కువ సమయాన్ని గడుపుతూ విజ్ఞానాన్ని సంపాదించేందుకు యువత ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉంటూ.. పుస్తక పఠనం అలవాటు చేసుకుని ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపారు. ఇక్కడి గ్రంథాలయంలో 2,500 లకు పైగా పుస్తకాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ వారియర్స్ అధ్యక్షులు ఆర్ వెంకటరమణ, ఉపాధ్యక్షులు రామనాయుడు, సభ్యులు డి సుబ్బారావు, గుడివాడ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## వేల పాలాలేని విద్యుత్ కోతలతో ప్రజలు ఇక్కట్లు

పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గత కొద్ది కాలంగా వేళా పాలాలేని విద్యుత్ కోతలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు చినుకు పడితే చాలు విద్యుత్తు అంతరాయం ఏర్పడడంతోపాటు కరెంటు ఎప్పుడు వస్తాదో ఎప్పుడు పోతాదో తెలియని పరిస్థితిలో ఉండడంవల్ల రాత్రి సమయంలో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు పూర్వం కరెంటు పోతే కిరోసిన్ ఉండడంవల్ల దీపాలతో కాలం గడిపేవారు ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉంటూ కాలం గడపవలసి వస్తుంది లో వోల్టేజ్ వలన తరచూ కరెంటు తీయడం వల్ల ఇంట్లో విలువైన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ వస్తువులు ఏసీలు ఫ్రిజ్లు కూలర్లు టీవీలు మరమ్మతుకు గురవుతున్నాయని దానివలన విద్యుత్ విని యోగదారులమైన మేము నష్టపోతున్నామని రాత్రి సమయంలో విద్యుత్తు సమంగా లేకపోవడం వల్ల వృద్ధులు పిల్లలు దోమకాటుకు బలి అయ్యి అనారోగ్యం బారిన పడుతున్నామని నీటికైనా విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సాధించి సరైన పద్ధతిలో కరెంటు ఇప్పించండి అని ప్రజలు వాపోతున్నారు

## శిలాఫలకాలపై కూడా ప్రతాపమా?

- ఇదేనా కూటమి ప్రభుత్వంలో మంచి అంటే ?
- ప్రజల మనోఫలకాలపై ఉన్నది తొలగించలేరు
- 40వార్డులో శిలాఫలకం పగులగొట్టడంపై మాజీ ఎంపీ భరత్ విస్మయం
- కలెక్టర్, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి





**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** స్థానిక 40వార్డులో తన హయాంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేయించినచోట వేసిన శిలాఫలకాన్ని పగుల గొట్టడం దిగజారుడు తనానికి నిదర్శనమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. ఆఖరికి ఈవిధంగా శిలాఫలకాలపై ప్రతాపం చూపిస్తున్నారా అని ఆయన విస్మయం వ్యక్తంచేసారు. ఈమేరకు భరత్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కూటమి ప్రభుర్వం వచ్చాక నగరంలో చేసిన పనులు ఏమీ లేనప్పటికీ వైసిపి హయాంలో వేసిన శిలాఫలకాలు ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో మోరంపూడి ఫ్లైఓవర్ దగ్గర శిలాఫలకాన్ని ఈవిధంగానే ధ్వంసం చేసి ఆతర్వాత ప్రజల్లోంచి వ్యతిరేకత రావడంతో పునరుద్ధరించారని భరత్ గుర్తుచేశారు. అయినప్పటికీ శిలాఫలకాలు కూలగొట్టడం ఆపలేదని ఆయన పేర్కొన్నారు. తిలక్ రోడ్డు సిసి డ్రైన్ శంకుస్థాపన శిలాఫలకం కూడా ధ్వంసం చేసారని ఆయన పేర్కొన్నారు. తాజాగా 40వార్డు వాటర్ ట్యాంకు నిర్మాణం చేసిన దగ్గర ఉన్న శిలాఫలకాన్ని పడగొట్టేశారని భరత్ విమర్శించారు. ఇది చాలా దిగజారుడుతనమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం మంచి అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. శిలాఫలకాలు కూలగొట్టగలరేమో గానీ, చేసిన అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలను ప్రజల మనోఫలకాల నుంచి తొలగించలేరని భరత్ వ్యాఖ్యానించారు. శిలాఫలకం తొలగించడానికి చెబుతూన్న కారణాలు సహేతుకంగా లేవని ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని ఆయన కోరారు.

## వీధి కుక్కలకు ఆపరేషన్ల కోసం అదనపు సౌకర్యాలు పెంచాం

- కూటమి వచ్చిన 14నెలల్లోనే 10,293 ఆపరేషన్లు అయ్యాయి
- వైసిపి నాలుగేళ్లలో 12,100 ఆపరేషన్లే చేసారు
- వైసిపి హయాంలో కెపాసిటీ ఎందుకు పెంచలేదు
- ప్రజల ఆరోగ్యం, సమస్యలపై ఏమాత్రం శ్రద్ధ చూపలేదు
- వీధి కుక్కలు గురించి కామెంట్లు తప్ప పరిష్కారం ఎందుకు చూపలేదు
- కూటమి అధికారంలోకి రాకపోతే పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో
- స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో వ్యాక్సినేషన్
- వచ్చే ఏడాదిలోగా కెపాసిటీ మరింత పెంచి వ్యాక్సినేషన్, ఆపరేషన్లు పూర్తిచేస్తాం
- ఊరిపట్ల, ప్రజల పట్ల బాధ్యత ఉన్నట్లే మూగజీవాల పట్ల నాకు బాధ్యత ఉంది
- ఏబీసీ సెంటర్ పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి





**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కూటమి అధికారంలోకి వచ్చాక వీధి కుక్కల వలన ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, కుక్కలు ఎన్ని ఉన్నాయో లెక్కతేల్చి , వాటికి ఆపరేషన్లు చేయడానికి అదనపు సౌకర్యాలు కల్పించామని రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమహేంద్ర వరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్వారీ ఏరియాలో కుక్కల ఆపరేషన్ల కోసం నిర్వహిస్తున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ లో వసతులు, షెడ్స్, ఆపరేషన్ థియేటర్, ఇతర సౌకర్యాలను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి హయాంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, ఆరోగ్యంపై ఎలాంటి శ్రద్ధ చూపించలేదన్నారు. ఏబీసీ సెంటర్ లో సౌకర్యాలు, సిబ్బంది లేకపోవడం వలన కుక్కలు బయటకు వెళ్ళిపోవడం వంటి కారణాల వలన ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే వాసు అన్నారు. పనిచేసే అధికారులున్నా సరే, సరిగ్గా వినియోగించు కోలేదని ఆయన వాపోయారు. ఏబీసీ సెంటర్ లో వైసిపి హయాం నాలుగేళ్లలో 12,100 ఆపరేషన్లు జరిగితే, కూటమి అధికారంలోకి వచ్చాక ప్రాంతాలవారీగా అధికారులకు బాధ్యతలు ఇచ్చి లెక్కలు తేల్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. సిటీలోని 50వార్డుల్లో మొత్తం 29వేల 91కుక్కలు ఉన్నాయని తేల్చి, సౌకర్యాలు పెంచి, వేగంగా ఆపరేషన్లు చేసినట్లు ఆయన వివరించారు. ఫలితంగా ఈ 14నెలల్లో మొత్తం 10,293 ఆపరేషన్లు అయ్యాయని ఆయన తెలిపారు. గతంలో నెలకు సగటున 300ఆపరేషన్లు అయితే ఇప్పుడు నెలకు 850అవుతున్నాయని ఆయన తెలిపారు. ఇంకా 18,860కుక్కలకు ఆపరేషన్లు చేయాల్సి ఉందని తెలిపారు. మరి వైసిపి హయాంలో ఎందుకు శ్రద్ధ వహించలేదని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కనుక అధికారంలోకి రాకపోతే పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒకసారి ఊహించుకుంటే అర్థం అవుతుందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇప్పుడు వైసిపి వాళ్ళు అవిగో కుక్కలు, అదిగో పిల్లల మీదికి పోతున్నాయి, అదిగో రోడ్లమీదికి వెళ్లిపోతున్నాయి అని చెబుతున్నారే గానీ పరిష్కారం చూపించగలిగారా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఈజీవుల అంశం కేంద్ర పరిధిలో ఉన్న అంశమని, వీటికి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేయడం మన చేతుల్లో ఉన్నపని అని గుర్తించి అధికారంలోకి వచ్చినవెంటనే చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. అధికారుల సహకారంలో కెన్నెల్స్ పెంచి, ఆపరేషనలు పెంచామని ఆయన తెలిపారు. స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేస్తున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు. కొవ్వూరు , నిడదవోలు ప్రాంతాల్లో కూడా కుక్కలను ఇక్కడికి తీసుకొస్తున్నారని, ప్రతీ కెన్నెల్ కి ఎక్కడి నుంచి తెచ్చారో బోర్డు కూడా పెట్టారని ఆయన చూపించారు. ప్రస్తుతం రోజుకి 30,40అవుతున్నాయని, వచ్చే ఏడాదిలో కెపాసిటీ 50కి పెంచి , నగరంలో ఉన్న కుక్కలన్నింటికీ వ్యాక్సినేషన్, ఆపరేషన్లు పూర్తిచేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అవగాహనతో కమిట్మెంట్ తో చేస్తామన్నారు. ఊరు పట్ల, ప్రజల పట్ల బాధ్యత ఉన్నట్లే మూగజీవాల పట్ల కూడా తనకు బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేసారు. రాత్రికి రాత్రి అద్భుతాలు చేయలేమని చెప్పానని, రెండేళ్లలో కంట్రోల్ చేస్తామని అన్నానని, 14నెలల స్టాటిస్టిక్స్ చూస్తే ఎంతమేరకు చిత్తశుద్ధితో పనిచేశామో తెలుస్తుందని ఆయన అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఏబీసీ సెంటర్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు



# అధికారమంటే ప్రజలకు సేవ చేయడమని నిరూపించిన నాయకుడు చంద్రబాబు : ప్రత్తిపాటి

ప్రభుత్వ ఖజానా కంటే ప్రజాహితం.. సంతోషమే తనకు ముఖ్యమని చాటి చెబుతున్న నాయకుడు మన ముఖ్యమంత్రి.

జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని, ట్రూ డౌన్ ఛార్జీల మొత్తాన్ని ప్రజలకే అందివ్వడం నూతన చరిత్రనే చెప్పాలి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అధికారమంటే అవినీతి.. అప్పనంగా దోచుకోవడం.. వ్యవస్థలను నిర్వీర్యం చేయడం.. ఎదిరించిన వారిని హింసించడమే అన్నట్టుగా సాగిన జగన్ దుర్మార్గపు పాలనకు.... పరిపాలనంటే ప్రజాహితం.. వారి సంతోషం.. సంక్షేమమనే దిశగా, పాలకుల ప్రతి ఆలోచనా ప్రజలకు మేలుచేసే దిశగా ఉండాలన్న సమున్నత లక్ష్యంతో సాగుతున్న కూటమిపాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రభుత్వం సాగిస్తున్న అభివృద్ధి సంక్షేమ సమపాళ్ల పాలనలో నిత్యం ప్రజలకు పండగే అనడానికి కూటమిప్రభుత్వ తాజా నిర్ణయాలు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆలోచనాత్మక విధానాలే నిదర్శనం.

### నేటి పాలకుల ఆలోచన సదా ప్రశంసనీయం

జగన్ అవినీతికి పూర్తిగా కుదేలైన రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కేవలం 15 నెలల్లోనే గాడిలో పెట్టి, విద్యుత్ తయారీ, సరపరాలో తలెత్తే నష్టాలను అధిగమించి, పంపిణీ సంస్థలపై పడిన భారాన్ని తగ్గించడం సామాన్య విషయం కాదు. ట్రూ అప్ లకే పరిమితమైన గత పాలకుల చర్యలతో విద్యుత్ భారాలతో అల్లాడిపోయిన రాష్ట్ర ప్రజానీకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ట్రూ డౌన్ ను పరిచయం చేయడం ఆయన పనితీరుకు నిదర్శనమనే చెప్పాలి. విద్యుత్ కొనుగోళ్లలో ఆదా అయిన రూ.1000కోట్లను (రూ.923.55కోట్లు) నేరుగా ప్రజలకే అందించేలా ఆయన తీసుకున్న నిర్ణయం సదా ప్రశంనీయం. ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసిన గత పాలకులకు భిన్నంగా ప్రజలకే తిరిగివ్వాలనే నేటి పాలకుల ఆలోచనా విధానం గురించి ఎంతచెప్పినా తక్కువే. మొన్నటికి మొన్న జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల రాష్ట్రానికి కలిగే రూ.8వేల కోట్ల ప్రయోజనాన్ని, నేరుగా ప్రజలకే అందించిన చంద్రబాబు... తాజాగా మరో వెయ్యికోట్ల లబ్ధిని ట్రూ డౌన్ రూపంలో వారికే అందివ్వడం చరిత్రలో నిచిపోయే అంశం. తన పాలనలో జగన్ ప్రజలపై రూ.32వేలకోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపాడు. పీపీఏల రద్దు మొదలు అనాలోచిత నిర్ణయాలతో ఏపీ విద్యుత్ రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసి 11 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, అదనంగా ట్రూ అప్, ఇంధర సర్దుబాటు ఛార్జీల పేరుతో పట్టపగలే వినియోగదారులకు చుక్కలు చూపించాడు.

### రాష్ట్ర ఖజానా కంటే ప్రజల సంతోషమే కూటమిప్రభుత్వానికి ముఖ్యం

సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ తోపాటు.. ట్రూ డౌన్ ఛార్జీల రాయితీ అందివ్వడంతో పాటు 50 గజాల్లో నిర్మించే ఇంటినిర్మాణ అనుమతి ఫీజును కేవలం రూపాయిగా నిర్ణయించడం మరో విశేషం. పట్టణాలు, నగర పంచాయతీల్లో ఇళ్లు నిర్మించుకునే పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగడే నిర్ణయం. దీనివల్ల ఖజానాకు జమయ్యే రూ.4వేలకోట్లను కూడా కాదనుకొని ప్రభుత్వం ప్రజల సంతోషానికే ప్రాధాన్యతనిచ్చింది. ఈ విధంగా ప్రజలకు మేలు చేసే నిర్ణయాల అమలుతో అధికారమంటే పెత్తనంకాదని, ప్రజలకు సేవచేయడమని కూటమిప్రభుత్వం నిరూపించింది... ఇకపైనా ఇదే ఒరవడి కొనసాగిస్తుంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

## ప్రజల పక్షాన నిలబడి, పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధికి కృషి చేయాలి




ప్రజలను కోరిన సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు...

**భువనగిరి సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, గ్రామాల అభివృద్ధి కోసం పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులుగా, సర్పంచులు గా, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ప్రజలను కోరారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి జిల్లా నాయకులు దయ్యాల నరసింహ అధ్యక్షతన వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా, మండల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహించి, సంవత్సర పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో సిపిఎం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. మండలంలోని బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేసి, అన్ని గ్రామాలకు కాల్వల ద్వారా నీరు అందించాలని, నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, ట్రిబుల్ ఆర్ నిర్వహణ ఆదుకోవాలని, గ్రామాల లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో గల కల్వర్టులను హై లెవెల్ వంతెనలుగా నిర్మించాలని సిపిఎం పార్టీ రైతాంగంతో కలిసి పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రైతాంగం, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి, సమస్య పరిష్కారం దిశగా నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. గ్రామాలలో పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ దారుల సమస్యలపై పోరాటం చేసి, హక్కులను సాధించి పెట్టిన ఘనత సిపిఎం పార్టీది అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల పక్షాన నిలబడి, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండలంలోని అనాజిపురం, హనుమపురం, చీమల కొండూరు, పెంచికల్పహాడ్, బసవపురం, వనపర్తి, ముత్తిరెడ్డిగూడెం, ముస్త్యాలపల్లి, నమాజ్ పల్లి, నందనం సర్పంచులుగా, అనాజిపురం, బస్వాపురం, హనుమాపురం, ముత్తిరెడ్డిగూడెం, వీరవెల్లి, నందనం గ్రామాల ఎంపీటీసీ సభ్యులుగా, భువనగిరి జెడ్పిటిసి సభ్యులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్రంగా పోటీ చేస్తున్నామని వివరించారు. అన్ని గ్రామాలలోని ప్రజలు సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, మండల నాయకుడు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, మోటై ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీ నరసయ్య, మద్దేపురం బాలు నరసింహ, తదితరులు పాల్గొన్నారు...

## బడా భీంగల్ గ్రామంలో బిఆర్ ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే




**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ గ్రామంలో మంగళవారం నాడు బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి బడా భీమ్గల్లో ఎన్నికల బిఆర్ఎస్ ఆఫీసుని ప్రారంభించారు బడా భీంగల్ రాజేశ్వరి ఆలయం నుండి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ గ్రామ నాయకులు యువకులు జై తెలంగాణ జై ప్రశాంత్ రెడ్డి నినాదాలతో బైక్ ర్యాలీగా ఊరేగింపు ద్వారా ఆఫీసుకి చేరుకొని ప్రారంభించడం జరిగింది ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 21 నెలలు దాటిన 6 గ్యారంటీలు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కటి షూ గా ఇప్పటిదాకా ఇచ్చింది లేదని చెప్పారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇచ్చేది నేను గ్యారెంటీ ఇస్తున్నానని ఓటును దండుకొని మోసం చేసిన ముఖ్యమంత్రి అంటే రేవంత్ రెడ్డి అని చెప్పడం జరిగింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ దారులకు మోసం చేసిందని ధాన్యం కొనుగోనప్పుడు కింటాల్ కి అదనంగా బోనస్ రూపంలో 400 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చినా ముఖ్యమంత్రి మాట తప్పడం ఆయనకు అలవాటని ఇప్పుడు మక్కా జొన్న విషయానికొస్తే ఒక క్వింటాల్కి కి 2200 ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాలు పెట్టలేక పండిన పంట రైతన్నలు దళారులకు 1600 1400 కింటాలుకి అమ్ముకుని గతి పట్టిందని ప్రభుత్వం పైన వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు మహిళలకు నెలకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తానని గెలిచినంక ప్రతిపక్ష నాయకుడిగా అడుగుతే నా పైన నా కార్యకర్తల పైన తప్పుడు కేసులు బనాయించి మేము ప్రజల్ని రెచ్చగొడుతున్నామని అధికార అహంకారంతోని మమ్మల్ని కేసులు పెడితే భయపడేది టిఆర్ఎస్ నాయకులు గానీ కార్యకర్తలు గాని ఎవ్వరు లేరని ఆనాడే మంత్రి జూపల్లి కృష్ణారావు కి అర్థం అయ్యేలాగా మా కార్యకర్తలు ఘాటుగా నిలబడి తప్పుడు కేసులకు మేం భయపడమని జవాబు ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ సైనికులకు ఉందని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చెప్పారు నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఏం తెలవకుండా మాట్లాడడం అలవాటని పసుపు బోర్డు మూడో రోజుల్లో తీస్తానని పసుపురైతులకు బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన ఘనత ఎంపీ అరవింద్ కే దక్కుతదని చెప్పారు జీఎస్టీ పైన ఎలాంటి అవగాహన లేనిది ప్రజలకు మోసం చేసిన తెలుసని ఒక్క కుటుంబానికి నెలకు 5000 రూపాయలు జివిస్టి రూపంలో మిగులుతుందని చెప్పడం సిగ్గుచేటని వేముల ప్రశాంత్ రెడ్డి సభ ముఖంగా ఖండించారు ఓటు అడిగే ముఖం లేక నన్ను చూసి కాదు మోదీ గారిని చూసి ఓటెయ్యండి అని చెప్పడం ఒక నాయకుడికి సిగ్గుచేటని చెప్పారు బిజెపి తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఉండగా ఒక యూరియా బస్తా తెచ్చే దమ్ము ధైర్యం లేనిది ఆఫీసులో కూర్చుండి చెప్పడం తప్ప ప్రజల్లో వచ్చి జవాబు చెప్పడం ధైర్యం లేక టిఆర్ఎస్ పార్టీని నామరూపం లేకుండా పోతదని చెప్పడం సిగ్గు చూడని చెప్పారు పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గాని ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి చేసిన మోసాలకు మహిళలకు చెప్పి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు వేయమని అడుగుతే చెప్పిన మాట ప్రకారం నెలకు ఇచ్చినంక నిలదీసినప్పుడే ఇచ్చిన హామీ ప్రజలు తిప్పి కొట్టడం అని అర్థమవుతుందని ప్రజలకు చెప్పారు 18 సంవత్సరాలు చదువుకుంటున్న ఆడబిడ్డలకు ఈ స్కూటీ ఇస్తానని మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతదని ఎమ్మెల్యే చెప్పారు బండా భీమ్గల్ గ్రామంలో నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేశారని మాజీ సర్పంచ్ సంజీవ్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పిలుపుకి వచ్చిన ప్రతి ఒక్కళ్లకు పేరుపేరునా గ్రామ నాయకుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో ఆది సర్పంచ్ సంజీవ్ మహిపాల్ అలియాస్ పులి బడా భీంగల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోర్తా లింబాద్రి గ్రామ మహిళలు యువకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ దుర్గాభవాని ఉత్సవ సమితి అన్న ప్రసాద కార్యక్రమంలో...

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** తారానగర్ జగదంబ సెంటర్ లో శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ దుర్గా భవాని పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద అనంతరం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ దుర్గ భవాని ఆశీస్సులు అందరి పైన ఉండాలని అందరూ ఆనందంగా జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత దేశంలో ప్రతి పండగ మనుషుల కలయిక, కుటుంబాల కలయిక మతాల కలయిక, ఆప్యాయత అనురాగాలతో ఒకరినొకరు మనస్ఫూర్తిగా పలకరించుకుంటూ కష్టసుఖాలు మాట్లాడుకుంటూ హాయిగా నవ్వుకోవడం కోసమే. బంధాల మధ్య ఏ చిన్న రాగద్వేషాలు ఉన్న అవన్నీ మర్చిపోయి, ఉన్న ఈ చిన్న జీవితాన్ని హాయిగా గడిపేద్దామన్నారు. ఆ దుర్గ భవాని కరుణ కృపా కటాక్షాలు ఎల్లవేళలా అందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవతను కోరుకుంటున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ దుర్గా భవాని ఉస్సో కమిటీ సభ్యులు భీమిలి శ్రీనివాస్ ముదిరాజ్, మహేష్ కుమార్ తివారి, రవి గౌడ్, రవిచంద్ర , కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, బృందం, శ్రీధర్, పవన్, గోపి నగర్ బీసీ సంఘం అధ్యక్షులు ఎస్ హరికృష్ణ చారి, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు,అందెల సత్యనారాయణ యాదవ్, తారా నగర్ సిరి లింగంపల్లి ప్రాంతంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు

## అనారోగ్యంతో బాధపడుతున్న కొమురయ్యకు అండగా నిలిచిన కే హెచ్ ఆర్....



**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన గుండు కొమురయ్య కాలుకు గాయమై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి ద్వారా కొమురయ్యను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురయ్యకు తన వంతు సహకారం ఎప్పటికి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, సోలిపురం వెంకటరెడ్డి, లోడి రాజేందర్, నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, బండి మల్లయ్య, మంగ శ్రీనివాస్, నిమ్మారెడ్డి అశోక్, పెసరకాయల నర్సిరెడ్డి, బత్తిని శివ, యాట మల్లికార్జున్, దండు మల్లేష్, నవీన్, శశి, బొంగు మధు, తదితరులు పాల్గొన్నారు....

## డ్రగ్స్ పై ఉక్కుపాదం: సజ్జనార్



**సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ నూతన పోలీసు కమిషనర్గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. "దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్. దీనిపై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ. !!!

మునుగోడు నియోజకవర్గ ప్రతినిధి కురుపాటి గణేష్



**మునుగోడు/చండూరు సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం...మరెక్కడా లభించదు...గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు నిరుపేదల పక్షపాతి గాంధీజీ ఫౌండేషన్ గాంధీజీ ఫౌండేషన్ వారి 22వ నెల సరుకుల పంపిణీ ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం....చండూరు:రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 22వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు.మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి ప్రీతి, కోడి శృతి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన పలువురు....







**ఆలేరు సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని శారాజి పేటకు చెందిన మాజీ వైస్ ఎంపీపీ బెంజారం రవి గౌడ్, మాజీ సర్పంచ్ బెంజారం రజని దంపతులతో పాటు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతుల సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి పార్టీ కండువాలు మెడలో కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి, గద్దనెక్కిన అనంతరం అమలు చేయలేక ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి తికమక పడుతూ, ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## సొంత గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న వేముల దంపతులు



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రం లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో మరియు శివోహం దుర్గా మండలి వారు ఏర్పాటు చేసి నవదుర్గ అమ్మవారిని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మరియు వేముల శ్రీనివాస్ దంపతులు మరియు బతుకమ్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సతీమణితో పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సొంత గ్రామంలో పండుగల కార్యక్రమాలకు హాజరై గ్రామ ప్రజలకు కలిసి శుభాకాంక్షలు తెల్పడం వలన గ్రామ ప్రజలు వేముల దంపతులకు దీవెన ఇస్తూ దేవుడు వేముల కుటుంబానికి చల్లగా ఉండాలని అమ్మవారికి కోరడం జరిగిందని మహిళలు చెప్పారు వేముల ప్రశాంత్ రెడ్డి సొంత గ్రామానికి ప్రతి పండుకి వచ్చి పండుగ ఇక్కడే జరుపుకుంటారని గ్రామస్తులు ఈ కార్యక్రమంలో మోతే రాజేశ్వర్ మాజీ మండల్ ఉపాధ్యక్షుడు నడుకోడా మాజీ సర్పంచ్ మూతి నర్సారెడ్డి పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పార్టీ నాయకునికి ఆర్థిక సహాయం అందజేసిన కే హెచ్ ఆర్.



**ఆత్మకూర్ యం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండలంలోని పల్లెర్ల మధిర గ్రామం పైన సిద్దాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు కొమరయ్య కాలుకు గాయమై గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పడుతూ, అరోగ్యం క్షీణించి, అనారోగ్యంతో బాధపడుతున్న విషయాలు తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి చరవాణిలో కొమురయ్యను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ పల్లెర్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, మండల కార్యదర్శి లోడి రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, బండి మల్లయ్య, మంగ శ్రీనివాస్, నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి, పెసరకాయల నర్సిరెడ్డి, యాట మల్లికార్జున్, బత్తిని శివ, దండు మల్లేష్, నవీన్, శశి, బొంగు మధు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న : బోడ స్వామి..!!



**చిట్యాల సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలో హై స్కూల్ వెనక బాగన యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రథమ శ్రీ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రులు భాగంగా ఈరోజు సరస్వతి దేవి అవతారంలో ఉన్న కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్టిక్ చైర్మన్ బోడ స్వామి మంజుల గార్ల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో యువసేన అమ్మవారి భక్తులందరూ పాల్గొనడం జరిగింది..

అఖండ భూమి

బుధవారం 01-10-2025

## నోటిఫికేషన్ విడుదల తోనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది




ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన....

**ఆలేరు సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సోమవారం నాడు ఎన్నికల కమిటీ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారానే రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చాయని చెప్పింది. రాష్ట్రంలోని 31 జిల్లాలలో గల 565 మండల అధ్యక్ష పదవి, 565 జడ్పిటిసి సభ్యులు, 5745 ఎంపీటీసీ సభ్యుల కానాల ఎంపిక కోసం 31, 300 పోలింగ్ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జడ్పిటిసి ఎన్నిక కోసం పోలింగ్ కేంద్రాలు 15, 302 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మొత్తం గ్రామపంచాయతీలు 12,733 కాగా, వార్డు సభ్యుల ఎన్నిక కోసం 1,12,288 స్థానాల కోసం మొత్తం 1,12,474 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ పంచాయతీల కోసం పోలింగ్ 15,52 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య ఒక కోటి 67 లక్షల 3168 మంది ఉన్నారని చెప్పారు. వీరిలో పురుషులు 81 లక్షల 65,894 మంది ఉండగా మహిళలు 85 లక్షల 36,770 మంది ఉన్నట్లు వివరించారు.....

## ఫ్రెండ్స్ క్లబ్ సౌజన్యంతో మేరా యువభారత్....




**ఆలేరు సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం నాడు ఫ్రెండ్స్ క్లబ్ సౌజన్యంతో మేరా యువభారత్, జిల్లా స్వచ్ఛభారత్ సంస్థ 2025 కార్యక్రమంలో భాగంగా ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు మంద సోమరాజ్, తెలంగాణ రాష్ట్ర ఫన్షనర్స్ అసోసియేషన్ ఎస్ టి ఓ పరిధి ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాతావరణ సమతుల్యతల కోసం మొక్కల పెంపకం ఎంతగానో అవసరమని అన్నారు. సత్య భారత్, స్వచ్ఛతహై సేవ 2025 విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మన పర్యావరణాన్ని రక్షించుకుంటేనే మనకు ప్రకృతి నుండి రక్షణ లభిస్తుందని చెప్పారు. పచ్చదనం, పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. నేటి అసాధారణ వాతావరణ పరిస్థితులు, మారుతున్న క్రమాన్ని తెలుపుతూ సహజ వాతావరణంలో, సహజంగా జీవించాలంటే ప్రకృతిని, స్వచ్ఛతను పునరుద్ధరించాల్సిన బాధ్యత అనేటి యువతరంపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, సభ్యులు చంద్రకుమార్, కమాండర్ రాహుల్, తేజ, వంశీ, ఈశ్వర్, రవి, కిరణ్, యాదగిరి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు....

## 2వ వార్డ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ యూత్ అధ్యక్షులు సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు తన సొంత ఖర్చులతో వార్డులో పలుచోట్ల డీజే సౌండ్ సిస్టం,లైటింగ్,ఏర్పాటు చేయించడం జరిగింది.ముందుగా మహిళలు సబ్బానీ అరుణ్ ను ప్రశాంశించారు.వార్డు మహిళలు రంగురంగుల పూలు బతుకమ్మలు పేర్చి చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యాలు చేస్తూ సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతర వార్డు మహిళలు సబ్బని అరుణ్ ను శాలువా కప్పి సత్కరించడం జరిగింది...

## చౌటుప్పల్ లో జరిగే పెన్షన్ దారుల సభకు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలి






**రామన్నపేట సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** అక్టోబర్ 6న యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించే పెన్షన్ దారుల సభకు పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. మంగళవారం నాడు రామన్నపేట మండలంలోని నీర్నేముల గ్రామంలో చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 6000 రూపాయలు, వృద్ధులు, వితంతువులు, ఇతర పెన్షన్ దారులకు 4000 రూపాయల పెన్షన్ను పెంచి, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. నూతనంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్లు మంజూరు చేసి, పంపిణీ చేయాలని సూచించారు. అక్టోబర్ 6న చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల సన్నాక సభకు పెన్షన్ దారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారుల నాయకులు నోముల శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, తొలి తరం ఎంఎస్పి సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ గౌడ్, నాయకులు నోముల శ్రీరాములు, నాగేటి కిష్టయ్య, శానకొండ అంజయ్య చారి, మునుకుంట్ల సత్తయ్య గౌడ్, చిప్పలపల్లి పార్వతమ్మ, ఆలకుంట్ల భద్రమ్మ, నేర్లకంటి మారమ్మ, తదితరులు పాల్గొన్నారు....

## కాకినాడ శ్రీ పీఠం లో విజయదశమి దేవీ శరన్న నవరాత్రులు మహెూత్సవంలో పాల్గొన్న మురళిరాజు వారి కుటుంబ సభ్యులు






**ప్రత్తిపాడు సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** శ్రీ పీఠం ఆలయ కమిటీ సభ్యులు మురళి రాజు స్వాగతం పలికారు కాకినాడ శ్రీ పీఠం లో విజయదశమి దేవీ శరన్న నవరాత్రులు సందర్భంగా జరుగుచున్న మహాశక్తి యాగం,హెూమములు,విశేష పూజ,శతకోటి కుంకుమ పూజ,లక్ష నిమ్మకాయల పూజ పాల్గొని శ్రీ బగళాముఖిదేవి అమ్మవారి దర్శనం చేసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు మాజీ జడ్పీటీసీ ముదునూరి లోవలక్ష్మి భారీ ఎత్తున భక్తులు పాల్గున్నారు

## కలెక్టర్ శ్రీ సగిలి షాన్ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా కాకినాడ లో కలెక్టర్ గారి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ సగిలి షాన్ మోహన్ ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిసి దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి సహకరించాల్సిందిగా కలెక్టర్‌ను ఎమ్మెల్యే సత్య ప్రభ కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, నియోజకవర్గ అభివృద్ధికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## కోటిపల్లి బస్టాండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గా అమ్మవారి 39వ శరన్నవ రాత్రుల మహెూత్సవాలు





ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాలంకరణ

బట్లంకి నాగ ప్రకాష్ ఆధ్వర్యంలో ఉత్సవాలు

**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయం 39వ దసరా మహెూత్సవములు కోటిపల్లి బస్టాండ్ ఆటో యూనియన్ ఆలయ గౌరవ అధ్యక్షులు బట్లంకి నాగ ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఏపీఐఐసీ మాజీ చైర్మన్ ఎస్ .శివరాం సుబ్రహ్మణ్యం, బొట్ల సురేష్, బి. ప్రభాత్, శ్రీనివాస్, తదితరులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. శ్రీదుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుబ్రహ్మణ్యం కోరారు. ఆలయం తరపున ఘనంగా సన్మానించారు. సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఒక భక్తురాలికి వెండి నాణెం బహుకరించారు. ప్రతిరోజు కుంకుమ పూజలలో పాల్గొనే భక్తులకు ఉచిత కూపన్ ద్వారా లక్కీ డ్రా నిర్వహించి మత్తయిదువులకు ఐదు గ్రాముల అమ్మవారి వెండి నాణెం బహుమతిగా ఇస్తున్నామని ఆలయ గౌరవ అధ్యక్షులు బట్లంకి నాగ ప్రకాష్ తెలిపారు. ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు శరన్నవరాత్రులు జరుగుతాయి అన్నారు. అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరిస్తున్నట్లు తెలిపారు. 22 నుంచి ప్రతిరోజు బాలత్రిపుర సుందరీ దేవి, గాయత్రీ దేవి, అన్నపూర్ణాదేవి ,కాత్యాయని దేవి, శ్రీ మహాలక్ష్మి దేవి ,శ్రీలలిత త్రిపుర సుందరి దేవి, మహా చండీ దేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిషాసుర మర్దిని దేవి, రాజరాజేశ్వరి దేవి అలంకారం చేస్తున్నట్లు తెలిపారు. యాగ బ్రాహ్మ ఈమని సంతోష్ , భైరవ బొట్ల సూర్య వెంకట సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు చండీ హెూమం, జరుగుతున్నాయని తెలిపారు 26 వ తేదీ నిప్పులు కుండం 29న సరస్వతి దేవి పూజలో పాల్గొన్న 500 మంది విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 10 శుక్రవారం మహా అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు . కోటిపల్లి బస్టాండ్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో ఆగని అక్రమ కట్టడాల ఆరాజకత్వం











ప్రజా ప్రతినిధుల చేతకానితనం అధికారుల మౌన అనుమతే కారణమని ఆరోపణలు

**రంపచోడవరం, సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ చేత అక్రమ కట్టడాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిపై ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం, అధికారుల చేతివాటం అక్రమ కట్టడ దారులకు వరంగా మారిందని విమర్శించారు. ఇప్పటికే న్యాయస్థానాలు అక్రమ కట్టడాలను తొలగించమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, వాటిని పూర్తిగా అమలు చేయకుండా రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. కొన్ని చోట్ల స్వచ్ఛందంగా తొలగించిన కట్టడాలు మళ్లీ పునరుద్ధరించబడుతున్నాయని, దీనికి అధికారుల మౌనమే కారణమని అన్నారు. 1/70 చట్టం ఏజెన్సీలో అమలులో ఉన్నా, ఆ చట్టాన్ని కాపాడాల్సిన నాయకులు, అధికారులు కళ్ళు మూసుకుని వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కుంజా శ్రీను మాట్లాడుతూ ు అక్రమ కట్టడాలపై సాక్ష్యాలతో వీడియోలు, ఫోటోలు సేకరించి గౌరవ న్యాయస్థానాలకు సమర్పించబోతున్నాం. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు పెట్టడానికి పిటిషన్లు వేస్తాం" అని హెచ్చరించారు. అలాగే, అసెంబ్లీలో ఏజెన్సీ సమస్యలపై ఎందుకు మౌనం వహిస్తున్నారో ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవిని ప్రశ్నించారు. "ఆదివాసి రిజర్వేషన్ల ఫలాలతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఆదివాసి హక్కుల కోసం మాట్లాడకపోతే, ఆదివాసులకు దిక్కెవరు?" అని ఆవేదన వ్యక్తం చేశారు. కుంజా శ్రీను డిమాండ్ చేస్తూ అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలి. అక్రమాలకు ఎన్ ఓ సిలు ఇస్తూ విద్యుత్, నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ చట్టాల అమలు విషయంలో ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ, పంచాయతీ, ఐటీడీఏ అధికారులను జవాబుదారులను చేయాలి అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ సభ్యులు మోడీద నూకరాజు, చోడి ప్రదీప్ కుమార్ దొర, పీఠ ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండల దొర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం సంఘంరాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నవిజయదశమి ఉత్సవమునకు ఆహ్వానము




**శ్రీశైలం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం లో జరుగు ఆర్ఎస్ఎసుదేశవ్యాప్తంగా గత 100 ,సంవత్సరాలుగా 81,వేల శాఖల ద్వారా లక్షలాదిమందిని దేశభక్తి, క్రమశిక్షణ గల వ్యక్తులుగా ఆర్ఎస్ఎస్ తీర్చిదిద్దుతున్నది. మన హిందూ సమాజం అనేక వందల సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న అయోధ్య రామాలయ నిర్మాణంలో మరియు అయోధ్య రామ పూజిత అక్షితలను ఇంటింటికి చేర్చడంలో సంఘ కార్యకర్తల కృషి మరువలేనిది. సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ సంఘచాలక్ (%=వూ% చీఫ్) ఇచ్చిన పిలుపును అందుకొని చిట్టచివరి గ్రామంలో కూడా హిందూ ధర్మం కోసం- దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం ప్రతి గ్రామం ప్రతి బస్తీలో ఉన్న ఇంటింటికీ సంఘ్ ను పరిచయం చేయాలనే యోజనతో శతాబ్ది కార్యక్రమాలు శ్రీశైలంలో నిర్వహించబడుతున్నాయి. దానిలో భాగంగా ఈ విజయదశమికి మన ఉప మండలం బస్తీలో జరిపే విజయదశమి ఉత్సవంలో మనమందరం గణవేష్ ఆర్ఎస్ఎస్ యూనిఫారం ధరించి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాము.. ఈ కార్యక్రమం శ్రీశైలం జడ్పీ హైస్కూల్ శ్రీశైలం నందు ఈ కవాతు కార్యక్రమం 600 , తోమంది శ్రీశైలంలోఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో ఈ కవాతు నిర్వహించబడుతుందని అంతిరెడ్డి అరవింద్ అని రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్త వెంకటేశ్వరరావు గారు హాజరవుతారు అని కూడాతెలిపారు,,,

## శ్రావణి కి న్యాయం చేయాలి ఐద్వా



**దేవనకొండ సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలమ్మ శ్రావణి కుటుంబ సభ్యులతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అలివేలమ్మ జిల్లా సహాయ కార్యదర్శి పిఎస్ సుజాత కలెక్టర్ గారితో వారు మాట్లాడుతూ 8 నెలల బాలుడిని చంపి శ్రావణిని రాడుతో కొట్టి దాడి చేసిన భర్త నరేష్ తో పాటు హత్యకు తోడ్పడిన కుటుంబ సభ్యులను కూడా అరెస్టు చేసి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న శ్రావణిని బతికించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అదేవిధంగా హాస్పటల్లో అయ్యే ఖర్చులు ప్రభుత్వమే చూసుకోవాలని కోరారు కలెక్టర్ గారు స్పందించి సమస్య పూర్తిగా విని కచ్చితంగా నరేష్ తో పాటు వారి కుటుంబ సభ్యుల మీద కూడా కేసులు పెట్టి కుటుంబ సభ్యులను కూడా అరెస్టు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు కలెక్టర్ గారు చెప్పడం జరిగింది అదేవిధంగా సమస్యను ఎస్పీ గారికి కూడా రెఫర్ చేయడం జరిగింది శ్రావణి కి కచ్చితంగా న్యాయం చేస్తామని హాస్పిటల్ ఖర్చులు కూడా నరేష్ కుటుంబ సభ్యులతో ఇప్పిస్తామని కలెక్టర్ గారు శ్రావణి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి శ్రావణి తండ్రి నరసప్ప వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది

## భవాని భక్తుల మరణానికి ఖచ్చితమైన బాధ్యులను గుర్తించి తక్షణ చర్యలు



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పుష్కర ఘాట్ లో భవానీ భక్తుల మరణానికి కారకులైన రాజమండ్రి రెవిన్యూ - మున్సిపల్ కార్పొరేషన్ ల పై చట్ట పరమైన చర్యలు , శాఖా పరమైన చర్యలకు ఆదేశించాలి . ఈ రెండు శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులను తూర్పుగోదావరి జిల్లా నుండి వేరే ప్రాంతాలకు బదిలి చేసి రాజమండ్రి కి ఉత్తమ ఉద్యోగులను అపాయింట్ చేయండి. ఈ రెండు విభాగాలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయకపోతే రాబోవు పుష్కరాల్లో పెద్ద ప్రమాదాలే సంబవిస్తాయి . భవాని భక్తుల మరణానికి ఖచ్చితమైన బాధ్యులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టండి ..

## సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించిన శ్రీనివాసుడు

దర్శించుకుని సూర్య ప్రభ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు





**గోకవరం,సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడు తిరుమల వీధుల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని సూర్య ప్రభ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూసూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యమండల మధ్యవర్తిశ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం అనిఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి అని ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు.

## కష్టాలు జయించి టీచరైన రాంబాబుకు స్టాలిన్ సత్కారం

-వెండి పెన్ను బహుకరిణ



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** కష్టాలను, కటిక పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించి రాష్ట్ర వ్యాప్తంగా ఎందరికో ఆదర్శంగా నిలిచిన మండపేట మండలం ఏడిదకు బొమ్మాళి రాంబాబు ను కడియం మండలం జేగురుపాడు సర్పంచ్, మండల వైకాపా అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది యాదల సతీష్ చంద్ర స్టాలిన్ సత్కరించారు.మంగళవారం రాంబాబు ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు.ఈ విజయానికి జ్ఞాపకంగా వెండి పెన్నును బహుకరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ నేటి యువతకు ఎంతో స్ఫూర్తిగా రాంబాబు నిలిచారన్నారు. కష్టపడి చదువుతూ, నిరుత్సాహాన్ని దూరం పెడితే విజయం సాధించవచ్చని ఇటువంటి వారిని చూసి నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టాలిన్ తో పాటు జనవిజ్ఞాన వేదిక జిల్లాకార్యదర్శి గంటి స్వామి ప్రసాద్, ఫీసర్మెన్ సొసైటీ ప్రెసిడెంట్ సాకా కిరణ్ కుమార్, బల్ల అన్నవరం,ఏడిదకు చెందిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి వాసిరెడ్డి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఛండీహెూమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు..



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని రాజమండ్రి శ్రీ రామనగర్ లో శ్రీశ్రీశ్రీ సంకటహర వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్త శ్రీ గన్ని కృష్ణ గారి ఇంటివద్ద వారి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించిన విశిష్ట ఛండీహెూమం కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు.. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీలలితాదేవి నవరాత్రులలో 8 వ రోజు
# దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**పుల్లల చెరువు సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలోగల కనకదుర్గ ఆలయం నందు గొడుగు గురవయ్య స్వామి గొడుగు వీరమ్మ స్వామి ఆధ్వర్యంలో 8 రోజు సోమవారం నాడు వేంచేసిన శ్రీలలితాదేవి అమ్మవారి నవరాత్రుల్లో 8వరోజు దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు పుల్లల చెరువు ఉమామహేశ్వర శర్మ ఈ సందర్భంగా ఉమామహేశ్వర శర్మ మాట్లాడుతూ బ్రహ్మ- విష్ణు-శివ త్రిమూర్తులు కలిసి పదిచేతులతో శక్తివంతమైన స్త్రీ రూపాన్ని సృష్టించారని, దేవీనవరాత్రులలో భక్తులు దుర్గాదేవిని శక్తి దేవతగా తొమ్మిది అవతారాలను పూజిస్తారని,దుర్గాదేవి నవరత్నమణి దీపకాంతులతో ప్రకాశించే దేవతయని, సింహవాహనారూడ దుర్గాదేవిగా ప్రకాశిస్తుందని, దుర్గాదేవిని శివునిలో సగం ఆకారంగా భావిస్తారని,సింహం స్వారీ చేయడం కనిపిస్తుందని,సింహం శక్తిని సూచిస్తుండగా దుర్గాదేవిని త్రియాంబకే అని పిలుస్తారని, అనగా అగ్ని సూర్యుడు-చంద్రుడు ఆమె కళ్లలో ప్రకాశిస్తుంటారని,దుర్గా అనే పదం కష్టములనుంచి ప్రజలను రక్షించేదని, ప్రపంచములో సర్వోనుత్తమైన శక్తి దుర్గాదేవియని, దుర్గతులను నివారించే పరాశక్తి



దుర్గాదేవిగా భక్తులను అమ్మవారు అనుగ్రహిస్తారని ఈ అవతారంలో దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహారించినట్లు పురాణాలు చెబుతున్నాయని, పంచప్రకృతి మహాస్వరూపాల్లో మొదటిది దుర్గారూపం భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే మాత,కోటి సూర్యప్రభలతో పూజిస్తే కనకదుర్గ అమ్మవారి కరుణిస్తారనికనకదుర్గా అమ్మను అర్చిస్తే శత్రుపీడనం తొలగిపోతుందని సర్వత్రా విజయం ప్రాప్తిస్తుందని కనకదుర్గ అమ్మవారికి ఎర్రని వస్త్రం సమర్పించి ఎర్రటి అక్షతలు,ఎర్రటి పుష్పాలతో అమ్మను పూజిస్తే కనకదుర్గ అమ్మవారు కరుణిస్తారని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పుల్లలచెరువు ఉమామహేశ్వర శర్మ తెలిపారు.

# సిద్ధిదాయిని అలంకారం కాలరాత్రి వాహనం వాహన సేవలోబ్రామరి















**శ్రీశైలం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైల క్షేత్రంలో లో శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఎనిమిదవ రోజు అమ్మవారికి ప్రాత కాల పూజలు, చండీశ్వర పూజ, మండపారాధనలు, చండీశ్వర పూజలు, కుమారి పూజలు నిర్వహించారు. సాయంకాలం స్వామి అమ్మవార్లకు నందివాహన సేవ నిర్వహించారు. ఈ సేవలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను నంది వాహన సేవ పై వేంచేబు చేయించి విశేషంగా అలంకార మండపంలో పూజాదికాలు నిర్వహించారు. సిద్ధిధాయిని అలంకారం లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ సంప్రదాయాల్లో భాగంగా గ్రామోత్సవం కళాకారుల విన్యాసాలు భక్తులనుఆకటుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## దొంగిలించిన సెల్ ఫోన్ ను బాధితురాలకు అందజేసిన ఎస్సై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో నాతవరం గ్రామానికి చెందిన లక్కోజు మాధురి తన అక్క వారి పిల్లలతో కలిసి నాతవరం నుండి నర్సీపట్నం ఆర్టీసీ బస్సులో వెళుతుండగా బస్సులో తన 20వేల రూపాయలు విలువ చేసే కొత్త మొబైల్ దొంగలించడం జరిగింది ఆమె నాతవరం పోలీసు వారిని సంప్రదించగా క్రైమ్ కానిస్టేబుల్ పి కిషోర్ మరియు అనకాపల్లి జిల్లా పోలీస్ టెక్నికల్ టీం సహకారంతో రాత్రి ఏడు గంటల కు పాయకరావుపేట మండలం కంటి పూడి గ్రామంలో మొబైల్ ని ట్రేస్ చేసి బాధితురాలికి అప్పజెప్పడం జరిగింది ఈ సందర్భంగా నాతవరం పోలీసు వారు విజ్ఞప్తి ఏమనగా దసరా సందర్భంగా ప్రయాణాలు చేస్తున్న ప్రయాణికులు ఆటోలు మరియు బస్సుల్లో రద్దీ ఎక్కువ ఉండడం వల్ల మీ విలువైన వస్తువులు పట్ల జాగ్రత్త వహించాలని నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ తారకేశ్వరరావు కోరడమైనది

## వినూత్న తరహాలో ఇంటి స్థలం విక్రయం....






**చౌటుప్పల్ సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ కు చెందిన ఓ వ్యక్తి తన రేకుల గది తో సహా 66 గజాల స్థలం అమ్మడం లేదని ఆలోచించి, లక్కీ డ్రా పద్ధతి ఏర్పాటు చేశారు. కొనుగోలు ఆసక్తి ఉన్నవారు 500 రూపాయలతో కూపన్ కొని లక్కీ డ్రా లో పాల్గొనాలని సూచించారు. మార్కెట్ ధర ప్రకారం ఆ స్థలం విలువ దాదాపు 16 లక్షలు ఉంటుందని తెలిపారు. 3000 కూపన్లు ముద్రించానని వాటిని కొన్నవారు దానిపై తమ వివరాలు రాసి తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన డబ్బాలో వేయాలని సూచించారు. నవంబర్ 2న లక్కీ డ్రా తీస్తా అని ప్రకటించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రజలు స్వాగతిస్తారా వేచి చూడాల్సిందే,.....

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పలువురిని సన్మానించిన బిజెపి నాయకులు....



**ఆలేరు సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలో సామాజిక, సాహిత్య రంగంలో కృషి చేస్తున్న ప్రముఖ విద్యావేత్త బండిరాజుల శంకర్, కవి, ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్యను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి, పూల మాలలు వేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నంద గంగేష్, ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్ కుమార్ గౌడ్, ఏలగల వెంకటేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా నాయకులు వడ్డేమాన్ నరేందర్, సేవా పక్షం కన్వీనర్ ఐలి సందీప్ గౌడ్, ఓ కన్వీనర్ గుర్రం నరసింహులు, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, సీనియర్ నాయకులు కళ్లెం రాజు గౌడ్, కటకం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

## ఆకాశాన్నంటే 63 అడుగుల బతుకమ్మ....

### అతిపెద్ద బతుకమ్మగా గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదు....



**హైదరాబాద్ సెప్టెంబర్ 30. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఘనంగా నిర్వహించే బతుకమ్మ పండుగ ముగింపు సందర్భంగా చేసే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సోమవారం రాత్రి హైదరాబాద్ మహానగరంలోని సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలలో 63 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేశారు. బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు ఒకేసారి బతుకమ్మ ఆడి, పాడారు. 63 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి, 1354 మంది మహిళలు పాల్గొనడం ఎన్ని వరల్డ్ రికార్డుగా నమోదు చేశారు. ఒకేసారి ఎక్కువమంది మహిళలు ఆడి పాడిన తెలంగాణ జానపద నృత్యంగా గిన్నిస్ బుక్ రికార్డు నమోదు చేసింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ బ్రృందులు స్వయంగా బతుకమ్మ పండుగ సంబరాలను పరిశీలించి, గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసినట్లు ప్రకటన చేశారు. ఈ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.....

## ఐ ఇ సి చర్చి వార్షికోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో బ్రెడ్లు పండ్లు పంపిణీ.



**తుగ్గలి సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** జేమ్స్ ఐఇసి ఎద్దుల దొడ్డి 22 వ చర్చి వార్షికోత్సవం సందర్భంగా పత్తికొండలో ఉన్నటువంటి వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవం పురస్కరించుకొని పత్తికొండలో ఉన్నటువంటి వృద్ధాశ్రమంలో వృద్ధులకు తమ వంతుగా బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకు వారికోసం సంఘం తరఫున వారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎద్దుల దొడ్డిలో వార్షికోత్సవ సందర్భంగా చర్చి నందు ప్రత్యేక ప్రార్థన కూటమి ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు సంఘ పెద్దలు స్థానిక పాస్టర్ రెవరెండ్ జి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహదేవర సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం.



**ఆలమూరు, సెప్టెంబర్ 30(అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ఎమ్మెల్సీ, ఆలమూరు కో ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ వ్యవస్థాపకులు దివంగత నరసింహదేవర సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని సొసైటీ అధ్యక్షుడు వంటిపల్లి సతీష్ కుమార్ అన్నారు. నరసింహదేవర సత్యనారాయణ 71వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సొసైటీ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి గ్రామ పెద్దలు, సహకార సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా సొసైటీ డిజిటలైజేషన్ గురించి వివరించి, వ్యాపారాభివృద్ధి గురించి చర్చించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రామానుజుల సూర్యప్రకాష్, సభ్యులు గుడాల నాగవెంకట్రావు, నరసింహదేవర సత్యనారాయణ మునిమనవడు నరసింహదేవర శ్రీను, కూటమి నాయకులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బియ్యం లారీ ఆటో ను వెనకనుంచి ఢీ కొనడం తో ఇద్దరు మహిళలు, చిన్నారి మృతి

**తుగ్గలి సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ పట్టణంలో మంగళవారం సాయంత్రం బియ్యం లారీ వెనకనుంచి ఆగిన ఆటోను ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు ,ఒక చిన్నారి మృతి చెందారు. తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన సుమన్ భార్య భూమిక (36) ,కుమార్తె నిఖిత (3), పవన్ భార్య శిరీష(35) లు పండగ సరుకుల కోసం ముక్కెళ్ల నుండి పత్తికొండకు వెళ్లి అక్కడ బట్టలు, పండగ సరుకులు తీసుకుని ముక్కెళ్ల ఆటో స్టాండ్ లో ముక్కెళ్ల కు వెళ్లేందుకు వారు ఆటోలో కూర్చున్నారు. అయితే బియ్యం లారీ వెనకనుంచి ఆటో ను ఢీకొనడంతో ఆటో లో కూర్చున్న వారు మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగి పోయారు. అలాగే గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## పది లీటర్ల నాటు సారా తో వ్యక్తి అరెస్టు

### కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ




**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** నాటు సారు అమ్ముతున్న వ్యక్తిని 10 లీటర్ల సారా తో అరెస్టు చేయడం జరిగిందని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎస్సై కిషోర్ వర్మ మాట్లాడుతూ ముందస్తుగా అందిన సమాచారం మేరకు మండలంలో చింతలపూడి గ్రామ శివారులో ఆడాకుల గ్రామానికి చెందిన ఎల్లంకి చిన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. అక్రమంగా నాటుసార అమ్మడం తయారు చేయడం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని ఎస్సై కిషోర్ వర్మ ఈ సందర్భంగా హెచ్చరించారు

## వాల్మీకి జయంతి వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి

### ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**దేవనకొండ సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అక్టోబరు 5న పత్తికొండలో వాల్మీకి జయంతి వార్షికోత్సవ సభ జయప్రదం చేయాలని ఆలూరు ఎమ్మెల్యేవిరుపాక్షి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యేను బివిఎస్బృందం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాల్మీకి జయంతి జయప్రదం చేయాలనికోరారు. అక్టోబర్ 5న పెద్ద సంఖ్యలో వాల్మీకులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి సమితి బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి,పత్తికొండ అధ్యక్షులు బోయ వీరన్ననాయుడు,తుగ్గలి మండల అధ్యక్షుడువివి నాయుడు,చక్రాల శ్రీను,చక్రాల దేవయ్య నాయుడు, దేవనకొండ మండల కార్యదర్శి పరమేష్,దేవనకొండ మండల యూత్ అధ్యక్షుడు శివరాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానానికి హైదరాబాద్ వాసి బాలం సుధీర్ ధర్మ ప్రచార రథం విరాళంగా అందజేత





**శ్రీశైలం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానానికి హైదరాబాద్ వాసి బాలంసుధీరు, ధర్మప్రచార రథాన్ని విరాళంగా సమర్పించారు. సుమారు రూ72 ,లక్షల వ్యయంతో ఈ రథాన్ని రూపొందించినట్లుగా దాత తెలియజేశారు. గంగాధర మండపం వద్ద ఈ ధర్మప్రచారరథానికి శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, దేవస్థాన చైర్మెన్ గా నియామకం కాబడిన పి. రమేష్ నాయుడు, అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో దేవస్థానం తరుపున ధర్మప్రచార కార్యక్రమాలను నిర్వహించేందుకు వినియోగించబడుతుందన్నారు. ఈధర్మరథం అనంతరం దాత మాట్లాడుతూ దేవస్థానానికి ధర్మప్రచారరణాన్నికిసమర్పించడం తమ పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నామన్నారు. శ్రీస్వామిఅమ్మవార్ల అనుగ్రహంతో తమకు ఈ అదృష్టం కలిగిందన్నారు.

## కరణం ధర్మశ్రీని సత్కరించిన వైయస్సార్సీపి జిల్లా యాక్టివ్ నెంబర్ కరక అప్పలరాజు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం ధర్మశ్రీ ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీఏసీ మెంబర్గా నియమితులైనందున ధర్మశ్రీ స్వగృహం గాజువాకలో నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ తో కలిసి అప్పలరాజు సాలువాతో సత్కర్ఇంచి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు బండారు నాయుడు గునుపూడి వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వేమల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు




భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.

**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.

**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

# సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి



వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలనుబాగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

**ఈ ప్రత్యేక చెట్టు విత్తనాల నుండి సింధూరం తయారీ:**

సింధూరం చెట్టు గింజల నుండి తయారవుతుంది. ఈ చెట్టును కుంకుమ చెట్టు లేదా ఒంటె చెట్టు అంటారు. ఇది ఒక ఔషధ మొక్క, దీని వృక్షశాస్త్ర నామం బిక్సా ఒరియానా. ఇది జామ చెట్టును పోలి ఉంటుంది. ఇది 20 నుండి 25 అడుగుల పొడవు ఉంటుంది. ఒక చెట్టు నుండి ఒకటిన్నర కిలోగ్రాముల వరకు వెర్మిలియన్ విత్తనాలు వస్తాయి. సాధారణంగా దీని విత్తనాలను రంగులు అంటే వర్ణద్రవ్యం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ప్రారంభ దశలో ఈ విత్తనం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరువాత క్రమంగా ఎరుపు రంగులోకి మారుతుంది.

**వ్యవసాయం ఎక్కువగా ఎక్కడ ?**

వెర్మిలియన్ చెట్టును సూర్యకాంతి ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెంచుతారు. భారతదేశంలో దీనిని ఎక్కువగా మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లలో సాగు చేస్తారు. వెర్మిలియన్ మొక్కకు అనేక ఔషధ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని సిందూరి అని కూడా అంటారు. సౌందర్య సాధనాలలో దీనిని లిప్‌స్టిక్, హెయిర్ డై, నెయిల్ పాలిష్, లిక్విడ్ వెర్మిలియన్ తయారీకి ఉపయోగిస్తారు. దీనితో పాటు దీని సహజ రంగును పెయింట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీని మొక్కను విత్తనాలు, కోత నుండి పండిస్తారు. మీరు దానిని విత్తనాల నుండి పండిస్తే మీరు దానిని ఇంట్లో ఒక కుండ నేలలో నాటవచ్చు. సింధూరాన్ని ముందుగా తయారుచేసిన పెన్ను సహాయంతో కూడా అప్లై చేయవచ్చు.

# శిథిలావస్థలో రహదారులు...





పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు..

ఇబ్బందుల్లో ప్రయాణికులు..

గుంతల మయంగా మారిన 44వ జాతీయ రహదారి.

**కర్నూలు/వెల్దుర్తి సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్) :** హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళ్లే జాతీయ రహదారి 44వ రహదారి గుంతలమయంగా మారింది. సుదూర ప్రాంతాల నుండి వెళ్లే ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం పది రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా కర్నూల్ నుండి గుత్తి వరకు జాతీయ రహదారి గుంతల మయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు తప్పించబోయి ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. గుంతల మాయంగా మారిన రహదారులను మరమ్మత్తులు త్వరగా నిర్వహించి ప్రయాణికుల ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజల కోరుతున్నారు. గుంతల మయంగా మారిన రహదారు లు మరమ్మతులను త్వరగా చేయకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. సంబంధిత జాతీయ రహదారుల అధికారులు చర్యలు తీసుకొని వెంటనే మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

# అనతి కాలంలోనే అరబ్ దేశాలకు అరకు కాఫీ

- అంతర్జాతీయ కాఫీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన అభ్యుదయ రైతు గడుతూరి రామలక్ష్మి.





**జీ.కే వీధి, సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ 1వ తారీఖున అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా కాఫీ చరిత్ర, భారతదేశంలో కాఫీ పంట సాగు ఎలా మొదలైంది అనే విషయాలు క్లుప్తంగా వివరించారు. అభ్యుదయ కాఫీ రైతు రామలక్ష్మి గడుతూరి మాట్లాడుతూ కాఫీ మొక్కలు మొదటగా ఇథియోపియా దేశం (కేఫా లేదా కఫ్ఫా ప్రాంతం)లో కనిపించాయి.అక్కడి నుంచి 15వ శతాబ్దంలో కాఫీని యెమెన్ (అరేబియా)కి తీసుకువెళ్లడంతో కాఫీ సాగు ప్రారంభమైంది. కాఫీ చరిత్రలో ప్రాచీన గాథ ప్రకారం, కల్ది అనే గొర్రెల కాపరి తన గొర్రెలు ఒక ప్రత్యేక చెట్టు ఫలాలను తిని ఉత్తేజం పొందడాన్ని గమనించి దానిని కాఫీగా గుర్తించి అందరికీ పరిచయం చేశాడు.అనతికాలంలో కాఫీ అరబ్ దేశ సముదాయాల్లో ప్రచారమై, తర్వాత ఇతర రాజ్యాలలో ప్రాచుర్యం పొందింది. 16వ, 17వ శతాబ్దాల్లో యూరోప్ మరియు తరువాత అమెరికాలో వాణిజ్యపరంగా పెంచడం మొదలైంది.భారతదేశంలో కాఫీ 17వ శతాబ్దంలో పరిచయమైంది. ప్రముఖ సూఫీ గురువు బాబా బుడాన్ యెమెన్ తీర్థయాత్ర నుండి రహస్యంగా ఏడు కాఫీ గింజలను తీసుకువెళ్లి, కర్ణాటకలో చిక్కమగళూరు చుట్టుపక్కల వాటిని నాటారు. ఆ కొండలను ఆయన పేరు మీద 'బాబా బుడాన్ హిల్స్' అని పిలుస్తారు. ఇక్కడి నుంచి కాఫీ భారతదేశానికి వచ్చి బ్రిటీష్ పాలన కాలంలో వాణిజ్యపరంగా పెంచడం మొదలైంది.ఇప్పుడు భారతదేశంలో అరబికా, రోబస్టా లాంటి వివిధ రకాల కాఫీ సాగుతోంది. కాఫీ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ సాగు 1898లో పాములేరు, పుల్లంగి, మారేడుమిల్లి గ్రామాలలో మొదలైంది. 1920లో చింతపల్లి, గూడెం కొత్త వీధి, అరకు, అనంతగిరి ప్రాంతాలకు విస్తరించబడింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 2.5 లక్షల ఎకరాల్లో గిరిజన రైతులు సేంద్రియ పద్ధతుల్లో కాఫీ సాగుతున్నారు. ఆ కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.అరకు కాఫీ 2023లో "ఒక్క జిల్లా - ఒక ఉత్పత్తి" (ఓడిఓపి) అవార్డును కూడా గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాలో రూ.1,050 కోట్లు పెట్టుబడిగా రాబోయే సంవత్సరాల్లో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు లక్ష్యంగా పెట్టుకుంది. ఇది సాకారమైతే గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం లభిస్తుంది వారి జీవితాలలో గొప్ప మార్పులు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా రామలక్ష్మి గడుతూరి గిరిజన కాఫీ రైతులకు అంతర్జాతీయ కాఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు అండగా ఉండటమే కోఆపరేటివ్ లక్ష్యం.



**జి.మాడుగుల సెప్టెంబర్ 30. అఖండ భూమి:** రైతులకు అండగా ఉంటాం సహకార సంఘం సొసైటీ బలోపేతం చేస్తాము అని జి.మాడుగుల పి.ఎ.సి.ఎస్ చైర్మన్ తల్లే త్రిమూర్తి అన్నారు. మంగళవారం జి.మాడుగుల మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ చైర్మన్ తల్లే త్రిమూర్తి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ త్రిమూర్తి మాట్లాడుతూ రైతులకు సహకార సంఘం సొసైటీ బలోపేతం కోసం భాగస్వామ్యం చేస్తాం అలాగే నూతన సభ్యత్వాలు స్వీకరణ చేస్తూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు.ఇప్పటికే వసూల్ కానీ మొండి బకాయిలు తిరిగి రికవరీ చేస్తామని నూతన ఖాతాదారులను చేర్పించి వారికి తగిన పంట రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించిన రైతులకు రుణాలు మంజూరు చేసేలా ఈ రోజు సంఘం డైరెక్టర్లు కిముడు కళ్యాణం, కిముడు వెంకటేశ్వర్లు సహకార సంఘం సొసైటీ ఖాతాదారులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న : మాజీ ఎంపీపీ తోకల వెంకన్న..



**చండూర్ సెప్టెంబర్ 30 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు చండూరు మండలం లోని తస్కానిగూడెం గ్రామంలో కనకదుర్గ అమ్మవారిని ఆలయాని దర్శించుకుని ప్రతేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చండూర్ మాజీ %పీ్రా%, తోకల వెంకన్న వారితో హరినాద్ రావు,అశోక్ రావు,ఆవుల కార్తీక్, ఆవుల యాదయ్య, ఆవుల లింగయ్య, ఆవుల వెంకన్న, ఆవుల శేఖర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు..

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559